సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 29, అక్టోబర్ 2024 12 పేజీలు



# వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...!

ఖమ్మం, సూర్య బ్యూరో : వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హోరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలు, భారీ హెర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతి పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు.

5వ పేజీలో...



- ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు
- బైక్ ర్యాలీలతో హోరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా
- రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ
- కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం
- ముగింపు రోజు విజేతలకు పొంగులేటి చేతుల మీదుగా బహుమతుల పంపిణీ





## సీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

ఖమ్మం, సూర్య బ్యూరో : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు

## మనసున్న మారాజు.... పొంగులేటి

పుట్టినరోజు సందర్భంగా ఘనంగా ర్యాలీ

నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) - తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని సోమవారం స్థానిక లక్ష్మీదేవిపల్లి నుండి కొత్తగూడెం ప్రకాశం స్టేడియం వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తెలంగాణ సాంప్రదాయం ఉట్టిపడేలా... కొమ్మునృత్యాలు, డప్పువాయిద్యాలు, ఎడ్లబండ్ల ర్యాలీలతో కొత్తగూడెం ప్రాంతం దద్దరిల్లింది.

2లో

## రైతులను మోసం చేస్తే ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదు

- రుణమాఫీ, రైతు భరోసా విషయంలో స్పష్టత ఇవ్వండి
- సాగుదారులకు భూములపై హక్కులు కల్పించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్)- ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయగా తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఏఐకేఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, అధ్యక్షులు చంద్ర నరేంద్ర కుమార్ అన్నారు. రైతాంగా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐకేఎస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బటాయించి ధర్నా నిర్వహించిన అనంతరం డిమాండ్ల వినతి పత్రాన్ని అధికారులకు అందించారు.

2వ పేజీలో...





## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి..

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా మెగా రక్తదాన శిబిరం

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) - పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఎ హాలులో కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సోమవారం మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు.

2లో



## ప్రతిభ కలిగిన క్రీడకారులను వెలిసి తీసేందుకే... ఈ పోటీలు

హట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

ప్రారంభించిన ప్రముఖులు

2లో

# మనసున్న మారాజు.. పొంగులేటి






మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో మంత్రిగా ఉన్న పొంగులేటి మనసున్న మారాజు అని ఎవరికి కష్టం వచ్చిన తన కష్టంగా భావించి తక్షణమే సమస్యను పరిష్కరించేందుకు అడుగు ముందుకు వేస్తారని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కీలకమైన నేతగా వ్యవహరించిన పొంగులేటి మరిన్ని పుట్టినరోజు వేడుకలను జరుపుకోవాలని, దేవుడి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), నాగా సీతారాములు, కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఊకంటి గోపాల్‌రావు, ఆళ్ల మురళి, తూము చౌదరి, చీకటి కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తే ప్రభుత్వాన్ని నిలదీయక తప్పదు

మొదటి పేజీ తరువాయి



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రెండు లక్షలలోపు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఏడాదికావస్తున్న మాఫీకి పూనుకోలేదని, కంటి తుడుపుగా లక్ష లోపు రుణాలను అనేక నిబంధనలు విధించి పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. ఇప్పటి వరకు ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించిన రైతు భరోసా జమ చేయకుండా కాలయాపన చేస్తూ పరోక్షంగా రైతులను అప్పుల ఊబిలోకి నెట్టివేస్తోందన్నారు. తక్షణమే రైతు భరోసా జమ చేయకుంటే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ధరణి పోర్టల్‌పై అనేక ఆరోపణలు చేసి రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన ప్రభుత్వం అందుకు తగిన విధంగా కొత్త రెవిన్యూ చట్టం తీసుకురావడంలో తీవ్ర జాప్యం చేస్తుండటంతో సాగుదారులు అన్యాయానికి గురవుతున్నారన్నారు. పెండింగులో ఉన్న భూములకు అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు పట్టాలు, అంబాసత్రం భూములు సాగుచేసుకుంటున్న పేద రిగ్గలకు పట్టాలు జారీ చేయడంతోపాటు రుణాలు రద్దు చేసి కొత్తరుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహార విధాలా చేయాలనీ, కల్తీ విత్తనాలు విక్రయించిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలనీ డిమాండ్ చేశారు. సంఘం నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాసరావు, కొమరి హన్మంతరావు, గుగులోత్ రాంచందర్, నరజాతి రమేష్, యాస రోశయ్య, ఇమ్మానియల్, ఏ సీతారామిరెడ్డి, బండి నాగేశ్వర్ రావు, ఇట్టి వెంకట్రావు, శనిగరపు శ్రీను, గిరి ఇరుకులపాటి సుధాకర్, విజయ్ మోహన్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికి తీసేందుకే... ఈ పోటీలు





**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) -** రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని కొత్తగూడెం సింగరేణి ప్రకాశం స్టేడియం వేదికగా 3 రోజులపాటు అత్యంత ఘనంగా నిర్వహించబడుతున్న స్త్రీ, పురుషుల ఆహ్వానం రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు సోమవారం తొలిరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ నేతలు కేక్ కట్ చేసి అనంతరం కబడ్డీ పోటీలు ప్రారంభించి ప్రముఖులు మాట్లాడారు. గ్రామీణ క్రీడగా పేరుగాంచిన కబడ్డీ పోటీలు జాతీయస్థాయిలో నిలిపేందుకుగాను ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రం కళలకు కాణాచిలాగా క్రీడలకు కూడా అదే ప్రాముఖ్యతను కల్పిస్తుందన్నారు. రాష్ట్రస్థాయిలో జరుగుతున్న ఈ పోటీలకు స్త్రీ, పురుషుల 16 జట్లు పాల్గొంటున్నాయని తెలిపారు. పొంగులేటి స్వరాజ్యం, రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ పోటీలను క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ నెల 28 నుండి 30 వరకు జరిగే ఈ పోటీలకు జాతీయస్థాయిలో ప్రో-కబడ్డీలో ఆడిన క్రీడాకారులు రావడం విశేషమన్నారు. మనసున్న మారాజు పొంగులేటి మరిన్ని పుట్టినరోజు వేడుకలను జరుపుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించేలా దేవుడు ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పోటీల చైర్మన్ చీకటి కార్తీక్, జాయింట్ సెక్రటరీ కె.స్వాతిముత్యంతో పాటు వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, ఎండి.రజాక్, మండే వీరహనుమంతరావు, తూము చౌదరి, జెవిఎస్.చౌదరి, ఊకంటి గోపాల్‌రావు, కోనేరు సత్యనారాయణ (చిన్ని), కంచర్ల చంద్రశేఖర్‌రావు, నాగా సీతారాములు, సిపిఐ నాయకులు ఎస్‌కె.సాబీర్‌పాషా, మహిపతి రామలింగం, ఏనుగుల అర్జున్‌రావు, తాటిపల్లి శంకర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి... జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

మొదటి పేజీ తరువాయి






ఈ కార్యక్రమాన్ని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఈ రక్త దాన శిబిరంలో రక్తదానం చేయడానికి పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ మెగా రక్తదాన శిబిరం ద్వారా 130 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా, నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసులు చేపడుతున్న ఈ కార్యక్రమాలకు జిల్లా ప్రజలు, యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. రక్తదానం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురై తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి, గర్భిణీ స్త్రీలకు, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారి ప్రాణాలను నిలబెట్టడంలో మన వంతు బాధ్యత నిర్వహించొచ్చని అన్నారు.కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన పోలీసు అధికారులు సిబ్బంది, స్థానికులకు పండ్లను, బిస్కెట్ ప్యాకెట్లను పంచారు.ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ తో పాటు సిఐలు, ఎస్ఐలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 3టౌన్ సిఐ శివప్రసాద్, జూలూరుపాడు సిఐ ఇంద్రాసేనారెడ్డి, ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు, కృష్ణారావు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు




**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వాపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి భాణా సంచా కాల్చి మంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అశ్వాపురం పి హెచ్ సీ లో రోగులకు, సీతారాంపురంలో నీ మానవీయ, మండల కేంద్రము లోని ఆరిఫా రోష్ని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక పి ఏ సి ఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతం రామకృష్ణ, మాదినేని రాంబాబు, కాకా రాములు, బట్టా సత్యనారాయణ, బచ్చు వెంకటరమణ, తూము వీరరాఘవులు, మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పండగలా జననేత జన్మదినోత్సవం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పండగలా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు, నోటుబుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి అభిమానులు, అభిమాన సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్ర రెవిన్యూ గృహశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య దంపతులు సోమవారం హైదరాబాదు వెళ్లి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోరం సతీమణి లక్ష్మి పూల బొకేను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు పొందారు.

## పొంగులేటి జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన అభిమానులు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు రాష్ట్ర మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా సుమన్, ఆదర్శ రవి ఆధ్వర్యంలో పొంగులేటి అభిమానులు స్థానిక అయిత ఫంక్షన్ హాల్ లో సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. అంత ముందు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి రోగులకు పాలు పండ్లు బ్రెడ్లను అందించారు.ఈ కార్యక్రమంలో పొంగులేటి అభిమానులు దీపక్, దిలీప్, సతీష్, శ్రీకాంత్, నాని,నవీన్,వినయ్,సాగర్ పాల్గొన్నారు.

## పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దంపతులు, మున్సిపల్ చైర్మన్



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య దంపతులతో పాటు, మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్‌కు వెళ్లి పొంగులేటికి బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఇల్లందు ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు పండ్లు, బ్రెడ్, పాలు పంచిపెట్టారు.

# మునగ సాగు ద్వారా రైతులకు అధిక లాభాలు : ఏడిఏ తాతారావు





బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)– మునగ సాగు ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చునని ఏడీఏ తాతారావు అన్నారు. సోమవారం మండలంలో మోరంపల్లి బంజర్ ఇరవెండి గ్రామాలలో మునగ సాగు పద్ధతులకు సంబంధించిన అవగాహన సదస్సు, బ్రోచర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రధానంగా పంటల మార్పిడి పై అవగాహన కలిగి ఉండాలన్నారు. దీని ద్వారా తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు పొందవచ్చు అన్నారు. జాతీయ ఉపాధి పథకం ద్వారా మునగ సాగు చేసుకునేందుకు ముందుకు వచ్చిన రైతులకు రూ 1,11366 లు అందజేయడం జరుగుతుందన్నారు. రైతులు వేస్తున్న వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న పాటుతో మునగ తోటలు వేసుకొని దానిలో వచ్చే లాభాలు పంటల పెట్టుబడుకు ఉపయోగపడతాయి అన్నారు. మునగ సాగుపై రైతులకు రైతు వేదికలలో అవగాహన సదస్సు జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సులకు రైతులు హాజరై సంబంధిత అధికారులు ఇచ్చే సూచన సలహాలు పాటించి మునగ సాగుపై ఆసక్తి చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి ,ఏవో శంకర్, ఏపీవో విజయలక్ష్మి, ఏఈఓ వైష్ణవి, పంచాయతీ కార్యదర్శి భవాని,సొసైటీ డైరెక్టర్ బత్తుల కొండారెడ్డి, రైతులు తాళ్లూరి రాధాకృష్ణ, గాదె నర్సిరెడ్డి,కైపు సుబ్బరామిరెడ్డి, బిజ్జం వెంకటరామిరెడ్డి, సోము ఆదిరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్లు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందు వాడవాడలో ఘనంగా శీనన్న జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో కేక్ కట్ చేసిన మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి**





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఇల్లందు పట్టణంలోని వాడవాడల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు డానియల్, అఖిలభారత పంచాయతీ పరిషత్ ఇల్లందు నియోజకవర్గ చైర్మన్ మహమ్మద్ ఇబ్రహీం, వార్డు కౌన్సిలర్ లు వారా రవి, నవీన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, చిల్లా శ్రీనివాస్, జాఫర్, తదితరులు కేకులు కట్ చేసి శ్రీనివాసరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి మాట్లాడుతూ, పేద ,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆయన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, చిరకాలం ఆయురారోగ్యాలతో విరజిల్లుతూ శీనన్న మరెన్నో పదవులను అధిరోహించి పేద ప్రజానీకానికి అండగా నిలవాలని కోరుకున్నారు. అదేవిధంగా పి ఎస్ ఆర్ యువసేన నాయకుడు మావునూరి గణేష్ ఆధ్వర్యంలో స్థానిక పాత శివాలయం లో ప్రత్యేక పూజలు జరిపి పొంగులేటి శీనన్న పేర అర్చన చేయించారు. అనంతరం కేక్ కట్ చేసి పావురాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కొండూరు రాజీవ్, టైలర్ నాగేశ్వరరావు, భాస్కర్, డాక్టర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు , దళిత రత్న మేకల శ్యామ్ ఆధ్వర్యంలో ఆసుపత్రి రోగులకు పళ్ళు పాలు పంచిపెట్టారు.

# ఆవునూరి గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– పట్టణపరిధి లోని అంబజార్ లో గల గ్రంథాలయ శివాలయంలో పొంగులేటి యువసేన జిల్లా నాయకులు ఆవునూరి గణేష్ ఆధ్వర్యంలో సోమవారం రెవెన్యూ గృహ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాంతికి సూచనగా పొంగులేటి శ్రీనన్న మనసులాగా ఉంటుందనే భావనతో పావురాన్ని ఎగరవేసి శీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆవునూరి గణేష్ మాట్లాడుతూ రానున్న కాలంలోఇలాంటి కార్యక్రమాలు అనేకం చేస్తామని అన్నారు.బడుగు బలహీన వర్గాల నిజమైన ఆశాజ్యోతి శ్రీనన్న అని పేద మధ్యతరగతి వర్గాల ప్రజలను కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటూ నష్టం వస్తే నేను ఉన్నాను అంటూ భరోసా కల్పించే గొప్ప నాయకుడు పొంగులేటి శీనన్న అని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర దేశ స్థాయిలో గొప్ప పదవులు రావాలని ఆశిస్తూ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యదర్శి భానతి మోజేష్, కొండూరు రాజీవ్, ఎస్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరేం పాపారావు, కీన్ టైలర్ నాగేశ్వరావు, గట్ల అశోక్, కంది సదానందం, కంది కొమరయ్య, పి.మాధవరావు, ఐఎన్టియుసి నాయకులు వాడపల్లి భాస్కర్, పొదుగు రాంబాబు,డాక్టర్ సత్యనారాయణ, కుసుమ సతీష్, గుడిసెల రవి పాల్గొన్నారు.

# నవంబర్ 6న ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సభను జయప్రదం చేయండి : మేకల శ్యామ్



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– నవంబర్ 6,న కొత్తగూడెం లోని గణేష్ టెంపుల్ ఏరియా లో గల ఉర్దూగర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే ఎస్సీ వర్గీకరణ విజయోత్సవసభను జయప్రదం చేయాలని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు దళిత రత్న మాదిగ శ్యామ్ మాదిగలను, మాదిగ ఉపకులాల నేతలను, కార్యకర్తలను, మాదిగ మేధావులను పెద్దలను కోరారు. సోమవారం స్థానిక జెకె కాలనీలోగల నూతన గ్రంథాలయ ఆవరణలో కార్యకర్తల నడుమ జిల్లా సదస్సు కరపత్రాలను మేకల శ్యామ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీల ఉమ్మడి జిల్లా సదస్సుకి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎస్ సి వర్గీకరణ ఉద్యమనేత, మాదిగ, మాదిగ ఉపకులాల పెద్దన్న, ఇటుక రాజు మాదిగ హాజరు కానున్నారని తెలిపారు. ఈ సభలో మొత్తం మాదిగనాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు రాచపల్లి చంద్రశేఖర్ మాదిగ, సీనియర్ నాయకులు తిప్పారపు ముత్తయ్య మాదిగ,ఇల్లందు పట్టణ,మండల కమిటీల నాయకులు పొన్నాల అనిల్ మాదిగ, తిప్పారాపు ప్రసాద్ మాదిగ, గరికపాటి సంజీవరావు మాదిగ, కోట మోసయ్య మాదిగ, మేకల శ్రావణ్ మాదిగ, గద్దపాటి బాబురావు మాదిగ, ఆలూరి వేణుగోపాల్ మాదిగ, వంగూరు జీవన్ మాదిగ, కొండూరి రామకృష్ణ మాదిగ, గుండె పాక కిరణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో అన్నదానం..




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ఏక వారద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు, నాగ హారతి, ధూప సేవ, ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ చేశారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ములకలపల్లి మండలానికి చెందిన పొన్న నాగరాజు ,బజ్జూరి కృష్ణారావు దంపతులు ఏర్పాటు చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ మేనేజర్ మాట్లాడుతూ నవంబర్ 2 నుండి డిసెంబర్ ఒకటో తేదీ వరకు కార్తీక మాసం పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామన్నారు. కార్తీక మాసం నెల రోజులు ఆలయంలో గోత్రనామార్చన, అమ్మవారికి కుంకుమ పూజ, మాస శివరాత్రి రోజు స్వామివారి కళ్యాణం, పౌర్ణమి రోజు చండీ హోమం, ప్రతి సోమవారం అన్నదానం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు ఆలయ సిబ్బంది 9959108107 ,9966320289,ఫోన్ నెంబర్లు సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.

# లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో సేఫ్టీ స్కిల్స్ పై అవగాహన




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బొల్లోరిగూడెం గిరిజన ఆశ్రమ హైస్కూల్లో బాలికలకు సేఫ్టీ స్కిల్స్ పై సోమవారం అవగాహన కల్పించడం జరిగింది. లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ సీఈఓ కౌముది నాగరాజ్ మాట్లాడుతూ పిల్లల పై జరిగే లైంగిక వేధింపులు పట్ల పిల్లలలో అవగాహన కల్పిస్తూ, పిల్లలు లైంగిక వేధింపులకు గురి అవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఎంతో ఉందని, ఈ ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ తరపున మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ బొల్లోరి గూడెం గిరిజన ఆశ్రమ హైస్కూల్ లో సేఫ్టీ స్కిల్స్ పైన ఒక సెషన్ తీసుకోవడం జరిగింది. పిల్లలలో ధైర్యాన్ని పెంచడానికి, భవిష్యత్తులో ముందుకు వెళ్ళడానికి ఇలాంటి సెషన్లు చాలా ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెలో పొంగిలేటి శీనన్న ఘనంగా పుట్టినరోజు వేడుకలు





### వృద్ధాశ్రమం, ఆరోగ్య ఉప కేంద్రాలలో పళ్ళు, పాలు పంపిణీ

### అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమం

### శీనన్నకమిటీ మండల కన్వీనర్ ముత్తినేని శ్రీనివాస్

**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర రెవెన్యూ ,సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను కన్వీనర్ ముత్తినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అశ్వాపురం మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి శీనన్న జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం మంచి కంటి నగర్ లో హరిఫా రోషిని,సీతారాంపురం గ్రామంలో ఉన్నటువంటి మానవీయ వృద్ధాశ్రమంలలో మండల కాంగ్రెస్ పార్టీ శీనన్న కమిటీ కన్వీనర్ సభ్యులు వృద్ధులకు పాలు పండ్లు పంపిణీ చేసారు. మొండికుంట గ్రామపంచాయతీ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో పార్టీ ముఖ్య నాయకులు శ్రేణులు పాల్గొని కేకులు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో ఉన్నటువంటి గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు, అశ్వాపురం పీహెచ్సీ వైద్య అధికారి సంకీర్తన చేతుల మీదుగా పళ్ళు, బెడ్స్, చిన్నారులకు బిస్కెట్స్ అందజేశారు. తదుపరి అంగన్వాడీ కేంద్రంలో మొక్కలు నాటిరు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే బలమైన నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అందరి అభిమాన నాయకుడు రాష్ట్ర రాజకీయాల్లోని అశేష జనానికి గుండెల్లో నిండి ఉన్న పొంగిలేటి శీనన్న మున్ముందు అనేక పదవులు అనుభవిస్తూ ముసుముందు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని తెలియజేస్తూ ఆయనకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, పొంగిలేటిఅభిమానులు కార్యకర్తలు, ఏ ఎన్ ఎమ్ లు, స్టాఫ్ నర్సులు, అంగనవాడి టీచర్స్, ఆశా వర్కర్లు తదితరులుతరులు పాల్గొన్నారు.

# పొంగులేటి అభిమానుల ఆధ్వర్యంలో అన్నదానం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** రాష్ట్ర రెవిన్యూ,హౌసింగ్ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పొంగు లేటి వీరాభిమానులు ఆవుల మధు, పిట్టల రామారావు పాల్వంచ అయ్యప్ప ఆలయం యందు 400 మంది అయ్యప్ప స్వాములకి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కి టిపిసిసి సభ్యులు నాగ సీతా రాములు, ఊకంటి గోపాలరావు దుప్పలపూడి సురేష్ జాల జానకి రెడ్డి బాలినేని నాగేశ్వరరావు కొత్వాల శ్రీనివాస్ చింత నాగరాజు మేదరమెట్ల వెంకటేశ్వరరావు రామకృష్ణ ఇజ్జగని గాని రవి గౌడ్ అప్పారావు భూలక్ష్మి చారి కనగల రాంబాబు బి శ్రీనివాస్ శ్రీశైలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పర్వతనేని ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు




**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల, శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్వతనేని ప్రసాద్ ఆధ్వర్యంలో ఆయన కార్యాలయం వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. భారీ కేకును కట్ చేసి వారి అభిమాన అధినాయకుడు పొంగిలేటికి ఘనంగా శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో లో ఉన్న అమ్మ సేవాసదనం వృద్ధాశ్రమంలో భారీ అన్నదానం నిర్వహించి వృద్ధులకు దుప్పట్లు రగ్గులు తలగడలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకుడు పర్వతనేని ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశాజ్యోతి, ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఆత్మీయతకు అనురాగానికి మంచితనానికి మహా గుణానికి మారుపేరైన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రానున్న రోజులలో తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం శ్రమిస్తారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త ఆయన వెన్నంటే ఉండి కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకుడు సాయిల నరసింహారావు, మండల నాయకులు రొయ్యల కుమార్, మండల ఎస్టీ సెల్ కన్వీనర్ వెంకన్న, వెలగల వెంకటేశ్వరరావు, కొండపల్లి జగపతి,సుగసాని శ్రీధర్,ఎస్.కె రఫీ, షఫీ, చెన్నారావు, పాషా,సాయి, జుంజునూరి నాగేంద్ర, మోరంపూడి గోపి,జేమ్స్, పాల్గొన్నారు.

# అధికారులూ...

### ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోండి

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లాలో ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా ప్రజలు సురక్షిత, ఆనందమయ దీపావళి జరుపుకునేలా అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లా అధికారులతో దీపావళి టపాసుల షాపులు ఏర్పాట్లు, చేపట్టాల్సిన చర్యలు, జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31న జరుపుకునే దీపావళి పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీ తదితర శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలన్నారు. కొత్తగూడెం ప్రకాశం మైదానంలో టపాసుల దుకాణాలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. బాణాసంచా దుకాణాలు ఏర్పాటుకు అనుమతుల మంజూరులో నిబంధనలు కచ్చితంగా పాటించాలన్నారు. అగ్నిపాపక శాఖ ఎన్ఓసి, మున్సిపల్, గ్రామపంచాయతీల అనుమతులు కచ్చితంగా ఉండాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఏ ఒక్కరూ బాణాసంచా దుకాణాలు నిర్వహించకూడదన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే దుకాణాలను సీజ్ చేయాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్టాళ్లలోనే టపాసులు కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడపడితే అక్కడ బహిరంగంగా బాణాసంచా దుకాణాలు నిర్వహిస్తే విక్రయదారుడుపై కేసులు నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. షాపులు పేలుడురహితమై ఉండాలన్నారు. నిషేధిత టపాసులు అమ్మకుండా నిఘా పెట్టాలన్నారు. నిబంధనల మేరకు షాపులు ఏర్పాటు చేస్తున్నారా...? లేదా...? అని రెవెన్యూ అధికారులు తనిఖీ చేయాలన్నారు. దుకాణాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో వాహనాల పార్కింగ్ కు తగిన చర్యలు చేపట్టాలన్నారు. మైదానంలో పారిశుద్య చర్యలు చేపట్టాలన్నారు. ముందస్తు జాగ్రత్తలలో భాగంగా ఇసుక, వాటర్ ట్యాంకులు, ఫైరింజన్లు అందుబాటులో ఉంచాలన్నారు. విద్యుత్ శాఖ వారు షాపులో నిర్వహిస్తున్న వారికి తాత్కాలిక మీటర్లు అందజేయాలని సూచించారు. అదే విధంగా అతుకుల వైర్లు, లూస్ కనెక్షన్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వైద్య శాఖ వారు హెల్త్ సూపర్వైజర్స్, ఏఎన్ఎంలతో వైద్య శిబిరం ఏర్పాటు చేసి, డ్రెస్సింగ్ కిట్స్ అందుబాటులో ఉంచాలని దీపావళి పండుగ రోజు స్పెషలిస్ట్ డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చంద్రశేఖర్, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు మధు, దామోదర్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, అగ్నిమాపక శాఖ అధికారి క్రాంతి కుమార్, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 29, అక్టోబర్ 2024

# వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...!







మొదటి పేజీ తరువాయి

ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.

### ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో....

మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మద్దినేని బేబి స్వర్ణకుమారి, బాణోతు విజయబాయి, గుమ్మా రోశయ్య, హరినాథబాబు, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, కొప్పుల అశోక్, కొంగర జ్యోతిర్మయి, కీసర పద్మజా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, పంతులు నాయక్, భీమనాథుల అశోక్ రెడ్డి, లింగాల రవికుమార్, గురుప్రసాద్, మియాభాయ్, కిలారు మనోహర్, ఉమ్మినేని కృష్ణ, కానుగుల రాధాకృష్ణ, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సహా వందలాది మంది పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జెండా ఊపి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో దుంపల రవికుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు.

### ఖమ్మం, పాలేరు నియోజకర్గాల్లో....

ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. రామన్నపేటలో బండి మనోజ్ ఆధ్వర్యంలో బొమ్మస్వామి గుడి వద్ద రక్తదాన శిబిరాన్ని, దానవాయిగూడెంలో చల్లా కృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఖమ్మం కైకొండాయిగూడెంలో నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరాలను చేపట్టారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో సురేష్ నాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని, రాజీవ్ గృహకల్పలో రూరల్ మండల కమిటీ, పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం జరిపారు. ఖమ్మంలోని జీవన సంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. బోనకల్, ముదిగొండ మండలాల్లోనూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కల్లూరు మండలం నారాయణపురంలో పొంగులేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు వస్త్రాల పంపిణీ, పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీల ముగింపు రోజున విజేతలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేయనున్నట్లు నిర్వహకులు తెలిపారు.

## మతిస్థిమితం లేక తాగిన మైకంలో ఉరి

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:** దూదిపాళ్ళ మహేష్ అనే వ్యక్తి అర్ధరాత్రి ఇంట్లో పైపులకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వెంకటాపురం గ్రామానికి చెందిన దూదిపాళ్ళ మహేష్ అనే వ్యక్తి గత కొంతకాలంగా మద్యానికి బానిసై మతిస్థిమితం కోల్పోయి తిరుగుతూ ఉన్నాడు. ఈక్రమంలో ఆదివారం రాత్రి మహేష్ బాగా తాగి తన తల్లితో గొడవపడగా ఆమె భయంతో వేరే ఇంట్లో నిద్ర పోయింది, మహేష్ ఒక్కడే ఇంట్లో పడుకున్నాడు. సోమవారం ఉదయం 6 గం,,లకు మహేష్ తల్లి అయిన



దూదిపాళ్ళ లక్ష్మి వెళ్లి చూడగా తలుపు గడియపెట్టి ఉండగా, చుట్టుపక్కల వారిని పిలిచి తలుపులు పగులగొట్టి లోనికి వెళ్లి చూడగా మహేష్ తన ఇంట్లో పైపులకు ఉరివేసుకుని చనిపోయాడు అని మృతుడు బావ అయిన మాధవరపు నరేష్ ఇచ్చిన పిర్యాదుపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మురళి తెలిపారు.

## ఘనంగా లావుడ్య తండాలో పొంగులేటి జన్మదిన వేడుకలు



### పొంగులేటి శీనన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ బాబు నాయక్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 28)మండలం లావుడియా తండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులొత్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామస్తులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భారీగా పాల్గొని వారి గ్రామంలో నూతనంగా నిర్మించబడ్డ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నామంపై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి వారు భవిష్యత్తులో మరిన్ని పదవి అధిరోహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రజల సుభిక్షం కొరకు అనునిత్యం పరితపించే పొంగులేటి శ్రీనన్న ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం ముత్యాలమ్మ గుడి నందు గ్రామస్తులు అందరు కలిసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగోత్ దేవా, లావుడియా వీరన్న, దరావత్ రాములు, లక్ష్మణ్ భూక్యా శంకర్, లావుడియ దూప్సింగ్, దేవా , లాకవత్ నంద,మూడ్ కృష్ణ, బోడ బద్య, లావుడియ భద్య, రఘు,కృష్ణ, కోమలు,గుగులోత్ మోహన్, రాంజీ,భూక్యా బాల, రాందాస్,గుగులత్ నారాయణ, గుగులోత్ హాచ్చు, బానోత్ యుగేందర్(గోరో),గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మౌలిక వసతులు: మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు



**వైరాసూర్యమేజర్ న్యూస్:** ప్రభుత్వం కల్పించే వసతులతో పాటుగా పాఠశాల సిబ్బంది కూడా వారి వారి ఆర్థిక పరిస్థితి అనుగుణంగా పాఠశాలకు సహాయ సహకారాలు అందించటం అభినందనీయమని, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళ పాటి సీతారాములు మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక సిపిఎస్ ప్రాథమిక పాఠశాల యందు పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేట్ శ్రీమతి యాస కృష్ణకుమారి వారి భర్త ప్రభుత్వ ఉపాధ్యాయులు కీర్తిశేషులు గడల సత్యనారాయణ గారి గుర్తింపుగా పాఠశాల ఉపాధ్యాయులు పెనుగొండ ఉపేంద్రరావు అభ్యర్థన మేరకు స్పందించిన కృష్ణకుమారి పాఠశాలకు 7000/- రూపాయలు విలువచేసే ఫ్యాన్లు, సిబ్బందికి లంచ్ బాక్సులు పంపిణీ చేస్తున్న సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ మేడం గారి యొక్క దాతృత్వాన్ని వెలకట్టలేమని విద్యార్థుల యొక్క అవసరాన్ని తీర్చడంలో ప్రతి సంవత్సరం పాఠశాలలకు పలు రకాలుగా సహాయ సహకారాలు అందించడం మంచి పరిణామమని ఆయన అన్నారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం అందించినారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జి మాధవరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామడుగు శ్రీనివాస చారి, గంగవరపు గృహలక్ష్మి, పెనుగొండ ఉపేంద్ర రావు, బండారు పద్మజ, కల్వ సుజాత, పుష్ప, సునీత సైదా వైష్ణవి తదితరులు పాల్గొనినారు.

## వైరా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథి ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**వైరా.సూర్యమేజర్ న్యూస్:** వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ విచ్చేసి కేక్ కట్ చేసి పొంగులేటి శీనన్న కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, టి పిసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దార్నరాజ శేఖర్, పొదిలి హరినాథ్ ,మచ్చ బుజ్జి, నంబూరి కనకదుర్గ, గుగులోత్ లక్ష్మీబాయి, బిడికే రత్నం, కర్నాటి హనుమంతరావు, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, కట్ల సంతోష్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, కొల్లి రమేష్, నాళ్ల రమేష్, గరిడేపల్లి కిషోర్, పుల్లారావు, వేల్పుల రామారావు, డేవిడ్, వాంకుడోత్ భీక్యా, దుగ్గిరాల ఎలీషా, బుడిగి వెంకన్న , దుగ్గిరాల జాకోబు, భూనాద్రి నవీన్, మోదుగు లక్ష్మయ్య, ఎస్ కే అనీఫ్, దుర్గ, సైదుబాబు, అమర్లపూడి అబ్బాస్, అఖిల్, మంద జీవన్, ఎస్.కె హుస్సేన్ , పండు,గూగులోత్ రవి, సాయి, వేముల శ్రీనాథ్, గున్నాల సురేష్ ,వీరయ్య, లక్ష్మయ్య. షేక్.తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## పశు గణన కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### 21వ అఖిల భారత పశుగణన వివరాల నమోదు గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




**ఖమ్మం, సూర్య బ్యూరో అక్టోబర్ -28:** జిల్లాలో పశు గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన 21వ అఖిల భారత పశు గణన 2024 గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపద అత్యంత కీలకమని, పశు గణనను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల పశువుల వివరాలను సేకరించి పశు గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణు మనోహర్, డిఆర్వో రాజేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శాంతి నిలయంతో పాటు గోవిందాపురం (ఏ),రావినూతల, చిరునోముల గ్రామాలలో పొంగులేటి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోవిందాపురం ఏ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బోనకల్ శాంతి నిలయంలో మండల కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకలలో మండలంలోని పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కుప్పెనకుంట్లలో పొంగిలేటి జన్మదిన వేడుకలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను పెనుబల్లి మండలంలోని పార్టీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. మండలం కుప్పెన కుంట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ, కర్నాటి వీరభద్రారెడ్డి ఆధ్వర్యంలో కేకును కత్తిరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగిలేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పెనుబల్లి గ్రామంలో పుంగిలేటి పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జంగా మాధవరెడ్డి, లక్ష్మి బాబు,దుర్గం నాగయ్య, అవులూరి కేశవరెడ్డి, శివారెడ్డి, వి. వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి జన్మదిన సందర్భంగా నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)** రాష్ట్ర గృహ నిర్మాణ రెవిన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా తిప్పిరెడ్డి వీరారెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల యందు నోట్ బుక్స్ పెండ్లు పంపిణీ చేయడం జరిగింది.

# చందునాయక్ ఆద్వర్యంలో- వాచ్యానాయక్ తండా గ్రామంలో పొంగులేటి జన్మదిన వేడుకలు





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 28 :** మండల పరిధి వాచ్యానాయక్ తండా గ్రామంలో సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానందుల ఆదేశాల మేరకు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చందు నాయక్ ఆధ్వర్యంలో పొంగులేటి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులతో భారీ కేకును కట్ చేపిచ్చి ఆ తరువాత స్వీట్స్ మిఠాయిలు పంపిణీ చేశారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మాంసాహారంతో విందును ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోతు చందు నాయక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోత్ పంతులు నాయక్ భానోత్ బద్రు నాయక్ రాజ్కోటి నాయక్ పవన్ నాయక్ విజయ్ నాయక్ బాలాజీ నాయక్ బాలాజీ నాయక్ నరసింహ నాయక్ విద్యార్థిని విద్యార్థులు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోటారు బైక్ లారీ ఢీ

## భార్య మృతి - భర్తకు తీవ్ర గాయాలు.



**ఖమ్మం సూర్య ప్రతినిధి:** ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామం. సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలకు త్రీవగాయాలు కాగా, ప్రమాదస్థలంలోనే భార్య అక్కడికక్కడే మృతి చెందింది. భర్తకు తీవ్ర గాయలయ్యాయి. నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన ఆవుల లక్ష్మీ నారాయణ, ఆయన భార్య పద్మ మోటారు బైక్ పై తోడేళ్లగూడెంలో జరిగిన ఫంక్షన్ కు హా జరై, ఇంటికి వస్తుండగా మార్గం మధ్యంలో తల్లంపాడు వద్ద మోటారుసైకిల్ ను లారీ వేగంగా వచ్చి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో పద్మ అక్కడికక్కడే చనిపోయింది. తీవ్ర గాయాలైన భర్తను 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఖమ్మం రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు..

# గుండెపోటుతో కార్పొరేటర్ మలీదు జగన్ మృతి



## కంట తడి పెట్టిన మంత్రి తుమ్మల

## అధికారికంగా ప్రకటించని కాంగ్రెస్ శ్రేణులు

**ఖమ్మం అక్టోబర్ 28 :** కాంగ్రెస్ నాయకుడు , ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మూడవ డివిజన్ కార్పొరేటర్ మలిదు జగన్ సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. జగన్ మృతితో తీవ్రంగా చలించి పోయిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కంటతడి పెట్టారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధికారికంగా మలీదు జగన్ మరణం గురించి స్పందించలేదు.పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఖమ్మంలో ని తన నివాస గృహంలో ఆదివారం ఉదయం పది గంటల సమయంలో మలీదు జగన్ కు గుండెపోటు రాగా , ఆ వెంటనే స్పృహ తప్పిపోయారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రికి హుటాహుటిన తరలించారు. మూడు వాల్స్ బ్లాక్ కావడంతో పరిస్థితి విషమంగా మారింది. చికిత్స పొందుతూనే సోమవారం ఉదయం 9:30 గంటల ప్రాంతంలో జగన్ మృతి చెందారు. జగన్ మరణ విషయం తెలియగానే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హైదరాబాద్ లోని



కిమ్స్ ఆస్పత్రి సందర్శించి , జగన్ భౌతిక కాయాన్ని చూడగానే తీవ్రంగా చలించిపోయారు. కొద్దిసేపు కంటతడి పెట్టిన తుమ్మల నాగేశ్వరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ అకాల మరణం బాధాకరమన్నారు. డివిజన్ లోని ప్రజల సమస్యలపై నిత్యం పనిచేసేవాడని , పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసే నాయకుడు జగన్ అని కొనియాడారు. అతడి మృతి పార్టికి తీరని లోటు అన్నారు. ఇదిలా ఉండగా మలీదు జగన్ మృతిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. విదేశాలలో ఉన్న జగన్ కుమారులు ఇంకా రావాల్సి ఉంది. మంగళవారం ఖమ్మంలో జగన్ అంత్యక్రియలు జరిగే అవకాశం ఉంది.

# ఘనంగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు..



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:–** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర రెడ్డి,పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి,జిల్లా నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తల్లపురెడ్డి నాగిరెడ్డి, అనుమోలు. కృష్ణారావు,మీడియా చైర్మన్ మల్లెల లక్ష్మణరావు, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ , దేవరకొండ రాజీవ్ గాంధీ,శీలం వెంకటరామిరెడ్డి, నన్నపనేని రామారావు, బాబురావు, దేవరకొండ శ్రీనివాసరావు, ఎస్ కే జాన్ బాషా,యన్నం పిచ్చిరెడ్డి,మాజీ ఎంపీపీ దేవరకొండ శిరీష, మాజీ సర్పంచులు జంగా పుల్లారెడ్డి, మొగిలి అప్పారావు,వేమిరెడ్డి త్రివేణి,శీలం ఉమామహేశ్వరి,ఆటో శీను, వేమిరెడ్డి వెంకటరెడ్డి, పెద్ద మళ్ళ మోహన్ రావుషేక్ బాజీ,బుర్ర నారాయణ,అంకశాల శ్రీను, తదితరులుపాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి....రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు

## 19వ డివిజన్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం, సూర్య బ్యూరో అక్టోబర్ -28:** సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 19వ డివిజన్ ఏకలవ్య నగర్, బోనకల్ రోడ్ నెంబర్-7 నందు టి.యు.ఎఫ్. ఐ.డి సి. నిధులు ఒక కోటి 55 లక్షలతో చేపట్టిన సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, లెవెలింగ్ సరిగ్గా ఉండాలని అన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని, పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్డీఓ గణేష్, 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ, కార్పొరేటర్ కమర్తపు మురళీ, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రాజులా బతకాలి...

**రైతు ఆందోళన చెందని జీవితం గడపాలి..**

**పాత్రికేయుల సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల..**

**మలేషియా టూర్ సక్సెస్..**



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** ప్రత్యామ్నాయ పంటల పరిశోధన కోసం పామాయిల్ పంటలు అధిక అభివృద్ధి మెలుకువలు తెలుసుకునే దిశలో మూడు రోజులు మలేషియా లో వ్యవసాయ, పామాయిల్ పంటలు అధికారులతో పంటలు పండించడానికి సులువైన మార్గాలకోసం మూడు రోజులు పాటు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ, టెక్స్ టైల్స్, చేనేత శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మూడు రోజులు పాటు మలేషియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మలేషియాలో నాణ్యమైన పామాయిల్ పంట సాగు విధానాలు.. ఆయిల్ ఫామ్ ప్రాసెసింగ్ మిల్స్ లో వినియోగిస్తున్న సాంకేతికతలను..ఇతర ఉత్పత్తులను అధ్యయనం చేయటం, వరి ఇతర వస్తువుల ఎగుమతి అవకాశాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మలేషియాలో మూడు రోజుల పర్యటన అనంతరం రాష్ట్రానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, టెక్స్ టైల్స్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం స్వగ్రామం అయినా గండుగులపల్లి లోని ఆయన నివాసం వద్ద మలేషియా టూర్ విశేషాలను వివరించటానికి పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజులలో ఆయిల్ ఫామ్ పంటను పెద్ద ఎత్తున సాగు చేయడం కోసం మలేషియా పర్యటన ఉపయోగపడుతుందన్నారు. భారత ప్రతినిధి మలేషియా బృందం ప్లాంటేషన్, వాణిజ్యాలు, ఇండస్ట్రీస్ మంత్రి డాటోసిరి జోహారి అబ్దుల్ ఘని తో సమావేశం అయ్యి నాణ్యమైన ఆయిల్ ఫామ్ మొలకల సరఫరా మంచి వ్యవసాయ విధానాలు, ప్రాసెసింగ్ మిల్లులు ,అభివృద్ధి చెందిన సాంకేతికతలు ఇతర ఉత్పత్తులు తయారీపై చర్చలు జరిపామని తెలిపారు. ఈ దిశలోనే తెలంగాణ పంటలను అత్యధిక దిగుబడులు సాధించే విధంగా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. తెలంగాణలో ఫీల్డా నాణ్యమైన ఫామ్ సీడ్ స్థాపనకు సహకారం అందిస్తారన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి వరి, మామిడి, దిగుమతి చేయడం కోసం ప్రయత్నిస్తామని తెలిపినట్లు తెలిపారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్ర , తెలంగాణలో అన్ని జిల్లాలలో పామాయిల్ పంట వేసే విధంగా అనుమతులు తీసుకొచ్చామని అన్ని జిల్లాలలో ఆయిల్ ఫామ్ నిపుణులు భూసార పరీక్షలు జరిపి ఆయిల్ ఫామ్ సాగుకు భూములు పనిచేస్తాయని తెలిపినట్లు అన్నారు. ఈ దిశలోనే 92, 93 వ సంవత్సరంలో ఈ ప్రాంతంలో పామాయిల్ పంటలను పరిచయం చేశామని పామాయిల్ పంపుతా విస్తరించడానికి 30 సంవత్సరాలు పట్టిందని అన్నారు అంతేకాకుండా కొత్తగా పామ్ ఆయిల్ పంట సాగు చేసే రైతులు అంతర్ పంటగా కోకో,వక్క, కొబ్బరి, మిరియాలు పంటలను, వేసుకోవాలన్నారు. రైతుకు అన్ని విధాల శ్రేయస్కరం గా ఉండే మునగ, వెదురు పంటలను అభివృద్ధి చేయాలని తద్వారా రైతులకు అధిక లాభాలను గడించవచ్చునన్నారు. పామాయిల్ గెలలకు టన్నుకు రూ 20,000 వచ్చే విధంగా కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామన్నారు. ఈ ప్రాంతంలో పామాయిల్ పంటలు వేసుకున్న రైతులు ఆనందంతో జీవనం సాగిస్తున్నారని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేనటువంటి పంటలు సాగు చేసుకోవాలన్నారు. నూతన వరవడితో మలేషియాలో పామాయిల్ గెలలను కోసే గడలు ఫైబర్ లో వస్తున్నాయని వాటి వల్ల కరెంట్ షాక్ లు ఉండవని మన రైతులు కూడా అవే గడలు వాడేలా మలేషియా నుండి దిగుమతి చేస్తామన్నారు. మునగ వెదురు పంటలపై ఆసక్తి చూపి రానున్న కాలంలో అత్యధికంగా పంటలు సాగు చేయాలని రైతులను కోరారు.. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు తో పాటు పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి ప్రసాద్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మండల నాయకులు రావు గంగాధరరావు, కోటగిరి సత్యంబాబు, బచ్చు సత్యనారాయణ, ఎర్రా వసంతరావు, మండల యువ నాయకులు కాసాని నాగప్రసాద్,తదితరులు ఉన్నారు.

# అర్హత గల చిట్టచివరి లబ్దిదారుని వరకు ప్రభుత్వ ఫలాలు అందించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**జిల్లాకు క్షేత్ర స్థాయి పరిశీలనకు వచ్చిన ఏఐఎస్, సిసిఎస్- 2024 అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, సూర్య బ్యూరో అక్టోబర్ - 28** అర్హత గల చిట్టచివరి లబ్దిదారునికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్-2024 అధికారులకు, తెలంగాణ డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ సంస్థచే ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ లో భాగంగా జిల్లాలో క్షేత్ర పరిశీలనకు వచ్చిన అధికారులతో కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సమావేశ మయ్యారు. జిల్లాలో విద్య, వైద్య పరంగా తీసుకున్న చర్యలు గురించి కలెక్టర్ అధికారులకు వివరించారు. పాఠశాలల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల హాజరు, మౌళిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు కు తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ వివరించారు. మధ్యాహ్న భోజనం, అధికారుల



పర్యవేక్షణ గురించి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సదుపాయాలు, ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్న తీరును వివరించారు. అధికారులు ప్రజలకు సేవలు అందించడానికి ఎంతో అవకాశమున్నదని, నేనేం చేస్తున్నాను, సమాజం నా నుండి ఏం ఆశిస్తున్నది, నా పరిధిలో ఏం చేయగలను అన్నది ఆలోచించాలన్నారు.ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే విధుల నిర్వహణ చేయగలమని, వృత్తికి న్యాయం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ప్రత్యేక ఫౌండేషన్ కోర్స్ కు జిల్లాకు వచ్చిన ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్ అధికారుల బృందం, ఈ నెల 21 నుండి 28 వరకు 8 రోజుల పాటు జిల్లాలో క్షేత్ర పరిశీలన చేసినట్లు, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాల్లో ప్రజలకు అందుతున్న సేవలు, సౌకర్యాల గురించి తమ పరిశీలనలో ఎదురైనా అనుభవాలను కలెక్టర్ తో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఎంసిహెచ్ఆర్డి ప్రాంతీయ శిక్షణ కేంద్ర మేనేజర్ ఆనంద్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో ప్రథమ బహుమతి కైవసం చేసుకున్న వైరా మహిళ




**వైరా. సూర్య మేజర్ న్యూస్:**ఆది యోగ పరమేశ్వర యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27న హైదరాబాద్ లో రామంతపురంలో జరిగిన రాష్ట్ర స్థాయి యోగ పోటీల్లో వైరా పట్నం బ్రాహ్మణపల్లి కి చెందిన రచ్చకొండ పద్మావతి భర్త రచ్చ కొండ రవి ప్రథమ స్థానం కైవసం చేసుకునేది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అంతర్జాతీయ ఆది యోగ ఫౌండేషన్ కార్యదర్శి కె .రాజశేఖర్ పద్మావతిని అభినందించారు ప్రశ్నాపత్రం మమౌంటర్ షీల్డ్ తో పాటు గోల్డ్ మెడల్, బహుకరించారు ఈ సందర్భంగా వైరా పట్నానికి చెందిన ఆరోగ్య శాఖ సిబ్బందితోపాటు పలువురు పట్న ప్రజలు పద్మావతిని అభినందించారు.

# సొసైటీ విచారణలో హై డ్రామా

**అడ్డుకున్న బిఆర్ఎస్ నేతలు,బంధువులు**

**మౌనం దాల్చిన అధికారులు**

**పక్కా ప్లానింగ్ అంటున్న రైతన్నలు**





**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** మండల పరిధిలోని కుర్నవల్లి ప్రాథమిక సహకార సంఘంలో అవినీతి,అక్రమాలు పెద్ద మొత్తంలో జరిగాయని పలు దినపత్రికలో వార్తలు వస్తున్న నేపథ్యంలో మంత్రి ఆదేశాలతో అధికారుల దోబూచులాటల నడుమ సోమవారం డి సి ఓ కార్యాలయం నుంచి ఓ అధికారి విచారణకు వచ్చారు. రైతులు తెలిపిన వివరాలు ప్రకారం అధికారులకు ఫలహారం రైతుల పరిహాసం అన్నట్లుగానే సొసైటీ ప్రజలను ఏ ఒక్క రైతుకు కూడా సమాచారం ఇవ్వకుండా, రైతులందరూ వ్యవసాయ పనులను వెళ్ళిన తరువాత అర్ధగంట ముందు ఓ విలేఖరికి సమాచారం ఇచ్చి ఉదయం 11 గంటలకు సొసైటి సిబ్బందితోనే విచారణ మొదలుపెట్టారు.ఇంతలో అక్కడికి చేరుకున్న జర్నలిస్టు మిత్రులు తమ దగ్గర ఉన్న ఆధారాలతో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తుండగా,సీఈఓ ద్వారా సమాచారం అందుకున్న సొసైటీ చైర్మన్ తన పార్టీసభ్యులు,బంధువులతో కలిసి సొసైటీ వద్దకు చేరుకుని వ్యక్తిగత దూషణలతో రగడను సృష్టించారని అన్నారు.మరొక విశేషం ఏమిటంటే కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం డబ్బులను కాజేసిన మాట వాస్తవమేనని,ఆ తర్వాత రైతులు గొడవ చేస్తే కొంతమందికి సెట్ చేసామని, తాము చేసిన అవినీతిని విచారణ అధికారి ముందు బహిరంగంగా ఒప్పుకోవటం. విచారణ సమయంలో గొడవ లేపితే చాలు అనుకొని పక్క ప్లానింగ్ తో గొడవ చేశారని రైతులంటున్నారు.అందుకే నోటీసు బోర్డులో కూడా విచారణ విషయాన్ని రైతులకు తెలుపకుండా జాగ్రత్తలు తీసుకున్నారని వారంటున్నారు.ఇంత జరిగిన విచారణ అధికారి మౌనం దాల్చడంతో జరిగిన విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి,సెక్షన్ 51 ఎంక్వయిరీ జరిగేలా చూడాలని రైతన్నలు కోరుతున్నారు.

## చింతోజు నాగేశ్వరరావు కు లీడర్షిప్ సర్టిఫికెట్



**వైరాసూర్యమేజర్ న్యూస్:**లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ జిల్లా 320 హైదరాబాదులో నో వేటల్ హొటల్లో రీజనల్ లయన్స్ లీడర్షిప్ అఫ్ఇన్స్టిట్యూట్( ఆర్ ఎల్ ఎల్ ఐ)దమూడు రోజుల పాటు వర్క్ షాప్ లో కొత్త ఆలోచనలు స్వయంగా నిర్ణయాలు సమాజానికి జీవితానికి ఉపయోగపడే అంశాల గురించి వర్క్ షాప్ నిర్వహించారు మూడు రోజులు జరిగిన ఈ వర్క్ షాప్ లో చింతోజు నాగేశ్వరరావు శిక్షణ పొందారు వర్క్ షాప్ లో '2024 '25 సంవత్సరానికి గాను రీజనల్ లీడర్షిప్ సర్టిఫికెట్ జిల్లా 320 ఈ నుండి ఖమ్మం జిల్లా వైరా క్లబ్ నుండి వర్క్ షాపు లో శిక్షణ పొందిన మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ లయన్ లయన్ చింతోజు నాగేశ్వరరావు మల్టిపుల్ 320 మల్టిపుల్ లీడర్స్ చేతుల మీదుగా లీడర్షిప్ సర్టిఫికెట్ ను సోమవారం అందుకున్నారు. నాగేశ్వరరావును లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీలగడపాటి ప్రభాకర్ రావుజోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ చెరుకూరు శ్రీనివాసరావు హనుమాయమ్మ కొల్ల రాంబాబు నూకల ప్రసాదరావు నూకల శ్రీనివాసరావు పులి కృష్ణర్జున రావు ఏడు నూతల బుచ్చి రామారావు తదితరులు అభినందించారు.

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయి అవార్డ్




గొప్ప అడ్మినిస్ట్రేషన్, నాణ్యమైన ఎడ్యుకేషన్ అండ్ ప్లేస్ మెంట్స్ అవార్డు-2024.

ఇండియా ఎలైట్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్స్టిట్యూషనల్ ఎక్సలెన్స్ అవార్డులు అండ్ కాన్ఫరెన్స్-2024వారిసౌజన్యంతో.



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయి ఎక్సలెంట్ అడ్మినిస్ట్రేషన్,క్వాలిటీ ఎడ్యుకేషన్ అండ్ ప్లేస్ మెంట్స్ అవార్డు లభించినందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి ,విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద జాతీయ స్థాయి ఎక్సలెంట్ అడ్మినిస్ట్రేషన్,క్వాలిటీ ఎడ్యుకేషన్ అండ్ ప్లేస్ మెంట్స్ అవార్డు సాధించినందుకు గాను ప్రిన్సిపాల్ ను విభాగాధిపతులను, బోధన,బోధనేతర సిబ్బందిని, వర్చువల్ రియాలిటీ సిస్టమ్ద్వారా శుభాకాంక్షలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి.శేషారత్నకుమారి కళాశాల తరుపున బెంగుళూరులో అందుకున్నారు. ఈ అవార్డు 23సంవత్సరాలుగా సమాజం పట్ల అచంచలమైన నిబద్ధతతో విద్య%ఁ%సామాజిక కార్యక్రమాలలో సేవలందిస్తున్నందుకు గుర్తింపుగా 25-అక్టోబర్-2024న ఈ జాతీయ స్థాయి అవార్డు ఇండియా ఎలైట్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషనల్ ఎక్స్లెన్స్ అవార్డ్స్ అండ్ కాన్ఫరెన్స్-2024,పద్మ శ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ సి.ఆర్.చంద్రశేఖర్ సంయుక్తాధ్వార్యంలో సగర్వంగా అందించబడింది. మోస్ట్ ప్రామిసింగ్ అండ్ భవిష్యత్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ అఫ్ ది ఇయర్-2024 తెలంగాణ, జాతీయ స్థాయి ఇండియా ఎలైట్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్స్టిట్యూషనల్ ఎక్సలెన్స్ అవార్డులు అండ్ కాన్ఫరెన్స్-2024 వారి సౌజన్యంతో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలకు అంకితభావంతో పని చేసినందుకు ప్రోత్సాహకంగా అందించబడుతుందని ప్రోత్సాహాన్ని అందించడం లేదా ప్రేరేపించబడే పరిస్థితిని చూపినందుకు ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డును కళాశాల తరుపున కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి.శేషారత్నకుమారి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా తమ ప్రిన్సిపాల్ కు భారత సేవా రత్న అవార్డు వచ్చిందని చెప్పారు. అరుదైన విషయంగా భావిస్తూ తమ అభినందన సభలో శుభాకాంక్షలు తెలియజేసారు. డాక్టర్ వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ సమాజం పట్ల తమ కళాశాల నిర్వహించిన బాధ్యతలను గుర్తింపుగా ఈ అవార్డు రావడంతో తమ కళాశాల బాధ్యతలను ఇంకా ఎక్కువగా వ్యవహరించవలసి ఉంటుందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా,జిల్లా వ్యాప్తంగా అత్యున్నతమైనదిగా పరిగణించబడుతున్న ఈ జాతీయ స్థాయి ఇండియా ఎలైట్ ఎడ్యుకేషన్ అండ్ ఇన్స్టిట్యూషనల్ ఎక్సలెన్స్ అవార్డులు , కాన్ఫరెన్స్-2024 అవార్డు రావడానికి అనేక అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ జాతీయ స్థాయి అవార్డు సాధించిన కళాశాలను డాక్టర్ వూటుకూరి.శేషారత్నకుమారి ని కళాశాల ఫ్యాకల్టీ మెంబర్స్, విద్యార్థినీ,విద్యార్థులకు అభినందనలు ఆనందం వ్యక్తపరిచారు.

# మలీదు జగన్ మృతి

### కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు ... తిలక్



ఖమ్మం నగరపాలక సంస్థ కార్పొరేటర్ మలీదు జగన్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు,ప్రజలకి తీరని లోటని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖమ్మం 3 టౌన్ ఏరియా పార్టీ కోఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు.జగన్ తనకు మంచి మిత్రుడు అని తెలిపారు. మలీదు జగన్ అకాల మరణం తనను ఎంతో బాధించిందని పేర్కొన్నారు. జగన్ సేవలు మరువలేనివి డివిజన్ లో ప్రజా సమస్యల పై జగన్ నిత్యం పని చేసేవాడని, నిరంతరం కష్టపడే నాయకుణ్ణి పార్టీ కోల్పోయిందని తెలిపారు. జగన్ మృతి పట్ల సంతాపాన్ని తిలక్ తెలియజేశారు. మలీదు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# రైతన్న కళ్ళలో చిరునవ్వు చూడాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### సన్న రకం వరి ధాన్యం క్వింటాకు రూ 500 రూపాయలు బోనస్ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 28** : మండల పరిది పుల్లయ్య బంజర్ గ్రామం లో సోమవారం సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఐ కే పీ ను సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమారు లు లాంచనంగా ప్రారంభించారు అందులో భాగంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు పండించిన సన్న రకం వరి ధాన్యం క్వింటాకు రూ 500 రూపాయలు బోనస్ అందిస్తున్నట్లు రైతులు కు తెలియజేశారు అనంతరం రైతన్న కళ్ళలో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు అనంతరం కల్లూరు మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆమె భారీ కేక్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమం లో కల్లూరు ఏ యం సీ మహిళా చైర్మన్ భాగం నీరజా దేవి ప్రభాకర్ చౌదరి ఎమ్మార్వో పులి సాంబశివుడు ఎంపీడీవో చంద్రశేఖర్ ప్రభుత్వ వ్యవసాయ అధికారిణి ఎం రూప కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలు







స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు డా.కోట రాంబాబు

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలను మధిరలో సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు ఆద్వర్యంలో కేక్ కట్ చేసి వర్ధిల్లు వెయ్యేళ్ళు.... జీవించు నూరేళ్ళు....అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కీలక పాత్ర పోషించి రాష్ట్ర వ్యాప్తంగా అశేష జనాదరణ కలిగిన నాయకుడిగా ప్రతి ఒక్కరి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి పొంగులేటి అని, రాబోయే రోజుల్లో మరెన్నో పదవులు రావాలని కోరారు. అనంతరం కేవిఆర్ హాస్పిటల్ నందు తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐలూరి వెంకటేశ్వరరెడ్డి, దేవిసెట్టి రంగారావు, యన్నం కోటేశ్వరరావు, యర్రగుంట రమేష్, వివిధ గ్రామాల పొంగులేటి అభిమాన ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

# మండల ప్రజావాణి సమస్యపై అధికారుల తక్షణ స్పందన



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మండల ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి విశేష స్పందన వస్తోంది. సమస్యలపై వినతి పత్రాలు ఇచ్చేందుకు గ్రామాల నుండి ప్రజలు తరలివస్తున్నారు. సోమవారం స్థానిక రైతు వేదికలో మండల ప్రజావాణి కార్యక్రమంలో మండల కేంద్రమైన బోనకల్ గ్రామానికి చెందిన రేగళ్ల శ్రీనివాసరావు ఖమ్మం రోడ్ లోని 11వ వార్డులోని ఓపెన్ ప్లాట్లలో నిత్యం దుర్గంధభరితమైన వాసనతో పాటు దోమలు వృద్ధి చెందడంతో ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య భద్రత ప్రాణాంతకంగా మారడంతో పారిశుద్ధ్య సమస్యపై సంబంధిత శాఖ అధికారులకు మండల ప్రజావాణి కార్యక్రమంలో అర్జీను సమర్పించారు. తక్షణమే స్పందించిన తహాశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీఓ వివి శాస్త్రి, క్షేత్రస్థాయి సిబ్బందితో పారిశుధ్య సమస్య ఉన్న ప్రాంతానికి చేరుకుని పూర్తి వివరాలను ఫిర్యాదుదారుడు రేగళ్ల శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య సమస్యను గుర్తించిన మండల ప్రజావాణి అధికారులు ఓపెన్ ప్లాట్లలో మురుగునీరు చేరి దుర్గంధ భరితంగా ఉండటంతో ఆయా ప్లాట్ల యజమానులకు నోటీసులు జారీ చేయాలని పంచాయతీ కార్యదర్శి కోలా రాజ్యలక్ష్మిని ఆదేశించారు. ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని నోటీసు అందిన వారం రోజులలో ఆయా ప్లాట్ల యజమానులు పారిశుద్ధ సమస్యపై స్పందించకపోతే పారిశుద్ధ్య యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీఓ శాస్త్రి లు స్థానిక పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్, పంచాయతీ సిబ్బంది రమేష్ నాగరాజు లు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు కొనసాగించాలని జిల్లా కలెక్టర్ కి వినతి



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** చింతకాని బిజెపి మండల అధ్యక్షులు కొండా గోపి అధ్యక్షతన చింతకాని మండలంలోని దళిత బంధు పథకంలో ను గత ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడం జరిగింది. మండలంలో సుమారుగా3000 దళిత కుటుంబాలు ఉండగా వారిలో 800 కుటుంబాలకు దళిత బంధు రానటువంటి కుటుంబాలకు రావాల్సి ఉన్నవి. కనీసం రెండో విడత దళిత బంధం నిధులు విడుదల చేసి దళితులను ఆదుకోవాలని కలెక్టర్ ముజామిల్ ఖాన్ ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. దీనిపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలోనే దళిత బంధు సమస్యలను పరిష్కరించి మిగిలిన లబ్ధిదారులకు యూనిట్లు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి మడుగుల చిన్ని కృష్ణ గారు , జిల్లా కార్యవర్గ సభ్యులు అనగాని రామారావు గారు, మండల యువమోర్చా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి, దళిత బంధు బాధితులు వెంకయ్య, శ్రీను, సత్తెనపల్లి పల్లి రాజు, హనుమంతు, వెంకటేశ్వర్లు రామయ్య తదితరులు పాల్గొన్నారు

సూర్య www.suryaa.com

మంగళవారం 29, అక్టోబర్ 2024

## హైదరాబాదులో ఇంటి వద్దకే ఆర్టీసీ లాజిస్టిక్ సేవలు.

**మంగళవారం డయల్ యువర్ డిఎం.**

**డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి.**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:** మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు సత్తుపల్లి డిపోలో డయల్ యువర్ డిపో మేనేజర్ ప్రోగ్రాం ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికులు మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు ఫిర్యాదులు, సలహాలు, సూచనల కొరకు 9959225962 కు ఫోన్ చేసి డిపో మేనేజర్ తో మాట్లాడవచ్చునని అన్నారు. ఈ సదా అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు. అదే విధంగా హైదరాబాదులో ఆర్టీసీ లాజిస్టిక్ పార్సిల్ లను ఇకనుండి ఇంటి వద్దకే చేరవేస్తున్నట్లు ఆమె తెలిపినారు. రాజధాని నగరంలో 31 ప్రాంతాల్లో వినియోగదారులకు ఈ అవకాశం కల్పించినట్లు ఆమె వివరించారు సత్తుపల్లి డిపో పరిధిలోని పార్శిలను బుకింగ్ చేసుకునే కస్టమర్లు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సందర్భంగా కోరారు ఇందుకుగాను పార్సిల్ బుకింగ్ చేసేవారు తప్పనిసరిగా పూర్తి చిరునామాతో పాటు పిన్కోడ్ నంబర్ను బుకింగ్ కేంద్రాల వద్ద తెలియచేయాల్సి ఉంటుందని మరిన్ని వివరాలకు సత్తుపల్లి డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షైక్ మునీర్ పాషా 9154298585 ను సంప్రదించాలని ఆమె కోరారు.

## జె వి ఆర్ కప్ దివాలి ఎడిషన్ క్రికెట్ టోర్నమెంట్ విజేతరెడ్ స్లాషర్స్



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :** స్థానిక జేవియర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్లో జరిగిన జేవియర్ కప్ దివాలి ఎడిషన్ క్రికెట్ టోర్నమెంట్లో రెడ్ స్లాషర్స్ టీం విజేతగా నిలిచింది. ఆదివారం రోజు జరిగిన ఫైనల్లో రెడ్ స్లాషర్స్ టీం , ఐ జే ఆరెంజ్ ఆర్మీ టీంలు తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన రెడ్ స్లాషర్స్ టీం నిర్ణీత 20 ఓవర్ల లో 180 పరుగులు సాధించింది లక్ష్య చేదనకుకు దిగిన ఐ జే ఆరెంజ్ ఆర్మీ టీం 171 పరుగులకు ఆల్ అవుట్ అవడంతో రెడ్ స్లాషర్స్ టీం జేవియర్ కప్ దివాలి ఎడిషన్ ట్రోఫీ ని సొంతం చేసుకుంది జేవియర్ కప్ దివాలి ఎడిషన్ విన్నింగ్ ట్రోఫీని మున్సిపల్ వైస్ చైర్మన్ సుజలా రాణి టీం కెప్టెన్ చీపు గంగాధర్ కి అందించారు. టోర్నమెంట్ లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా రాజా, బెస్ట్ బ్యాట్స్మెన్ గా మహేష్, బెస్ట్ బౌలర్ గా రాజా, ఫైనల్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఆర్కే, బెస్ట్ ఫీల్డర్ గా శ్రీను లు నిలిచారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి టోర్నమెంట్ నిర్వాహకులు చాత్రాతి పార్థు, చల్లూరి మనోజ్, శివ, వంశీ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు శ్రీనిధిస్కూల్ విద్యార్థులు ఎంపిక

**స్కూల్ ప్రిన్సిపాల్ & కరస్పాండెంట్ బి. అంజన్ బాబు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**ఆదివారం కొత్తగూడెంలో జరిగిన జిల్లా స్థాయి అండర్ 14 బాలుర మరియు బాలికల కబడ్డీ పోటీలలో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ 9 వ తరగతి విద్యార్థులు నాగ అఖిల్, మౌనిక, కార్తీక లు అత్యంత ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయినట్టు తెలియజేసి స్కూల్ కరస్పాండెంట్ %ు% ప్రిన్సిపాల్ బి అంజన బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు,ఈ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమమైన విద్యతో పాటుగా క్రీడల్లో నైపుణ్యం కలిగిన విద్యార్థులకు సరైన శిక్షణ ఇచ్చి వారి ఉన్నతకి పాటుపడే ఏకైక స్కూల్ శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చందు, వ్యాయామ ఉపాధ్యాయుడు శివ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి.శ్రీనివాసరెడ్డి ని మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైద్రాబాద్ జూబ్లీహిల్స్ మినస్టర్ క్వాటర్స్ లో సోమవారం నిర్వహించిన మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలకు కాంగ్రెస్ పార్టినాయకులు హాజరై పుష్పగుచ్ఛం అందించి మంత్రి కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకమిటి.చైర్మన్ కోసూరి.శ్రీనివాసరావు,దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాలిబ్ పాషా,శేషగిరిరావు,శ్రీదర్మశాస్త్ర ట్రస్ట్ చైర్మన్ మూడ్.సిద్దు నాయక్,రాయల.పుల్లయ్య,పాల్గొన్నారు.

## పొంగులేటి పుట్టినరోజు పండుగ వేడుక...







**సింగరేణిలో ఘనంగా నిర్వహించిన అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు.. ఉమ్మడి తిరుపతిరావు**

**కారేపల్లి లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన అభిమానులు.. రక్తదానం చేసిన కార్యకర్తలు,**

**అన్నదానం చేసిన అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి అక్టోబర్28)తెలంగాణ రాష్ట్ర అభిమాన నాయకుడు రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు..మండలంలోని ప్రజల అభిమాన నాయకుడు మంచితనానికి తను మారు పేరు చిరునవ్వు,ఆచిరు నవ్వును తన అభిమానులకు పంచుతూ అభిమానుల కష్టనష్టాల్లో నేనున్నాను,ధైర్య పడవద్దు ధైర్యంగా ముందుకు నడవండి ఎలాంటి ఇబ్బందులు వచ్చినా మీకు నేను అండగా ఉంటానని మాట ఇచ్చే నాయకుడు పనిచేసే నాయకుడు అని తిరుపతిరావు వక్కానించారు.రెవెన్యూ శాఖ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు పండుగ ఘనంగా వేడుకలు జరుపుకున్న అభిమానులు.జిల్లా నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు సోమవారం సింగరేణి బస్టాండ్ సెంటర్లు తిరుపతిరావు మాట్లాడుతూ.. బస్టాండ్ సెంటర్లో భారీ ఎత్తున అభిమానులు కార్యకర్తలు టపాసులు కాల్చి సంతోషంగా బర్త్డే విషెస్ చెప్పారు.శ్రీనన్న బర్త్డే కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.అట్లనే రక్తదాన శిబిరాన్ని నిర్వహించి అభిమానులు తమ రక్తాన్ని డొనేట్ చేశారు.ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు. పొంగులేటి శీనన్న నిండు నూరేళ్లు ఆయుష్ తో ఆయురారోగ్యాలతో రాష్ట్ర ప్రజలకు జిల్లా మండల ప్రజలకు సేవ చేయాలని తిరుపతిరావు కొనియాడారు.ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనన్న నాయకత్వం తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందుకెళ్తోంన్న శ్రీనన్న నాయకత్వం వర్ధిల్లాలి అని అకాక్షించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,కాంగ్రెస్ నాయకులు సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు కాంగ్రెస్ నాయకుడు బి రామ్మూర్తి నాగేశ్వరరావు తాజుద్దీన్ మజీద్ మాజీ ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి పొలగాని శ్రీనివాసరావు మాజీ ఎంపీటీసీ ఈశ్వరి భాయ్ వి గోపాల్ ఎండి యాకూబ్ బి దేవుల,శంషుద్దీన్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లంకాసాగర్ ప్రాజెక్టులోకి చేప పిల్లలు విడుదల



**ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి.**

**పొంగిలేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్. :** పెనుబల్లి లంకాసాగర్ ప్రాజెక్ట్ లో 6 లక్షలు చేప పిల్లలును ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్యశాఖ 100శాతం రాయితీపై లంకాసాగర్ ప్రాజెక్ట్ లో 6 లక్షలు చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గం మత్యకారుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుంది అని, మత్యకారుల సమస్యలు ను రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ఖమ్మం జిల్లా మంత్రులు బట్టి, తుమ్మల,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలియజేసారు. అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా లంకాసాగర్ రైతు వేదిక నందు ఎమ్మెల్యే రాగమయి కేకులు కత్తిరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జనం మెచ్చిన నేత పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గంట ప్రతాప్, ఎంపీడీవో అన్నపూర్ణ, కల్లూరు ఏఎంసిచైర్మన్ భాగం నీరజ, జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు శివ ప్రసాద్, మత్స్య





పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు నీలాల గోపి కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరావు చీకటి రామారావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, చీకటి నరసింహారావు, బొర్రా కోటేశ్వరరావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, అలుగోజు చిన్నస్వామి, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, మోరంపూడి బాబురావు, బాపిరెడ్డి, పామర్తి అమర్నాథ్, దొంతు మాధవరావు, గుంట్రు శ్రీనివాసరావు, పాకలపాటి సతీష్, కావిటి శ్రీను, సురేష్ నాయక్, మల్లెల రాజా, కార్యకర్తలు, గ్రామస్తులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### సింగరేణి సేవాసమితి అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**- సింగరేణి సేవాసమితి ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో వివిధరకాల శిక్షణల కొరకు దరఖాస్తు చేసుకున్న 175 మంది మహిళలకు స్థానిక వై.సి.ఒ.ఎ. క్లబ్‌లో సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ, యువకులకు సింగరేణి సేవాసమితి చేపడుతున్న ఉపాధి అవకాశాలను అందరు సద్వినియోగం చేసుకోని స్వయం ఉపాది పొంది తమ కుటుంబాలను పోషించుకోవాలని సూచించారు. అలాగే మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, స్వయంఉపాధికోసం సేవాసమితిఅందిస్తున్నఅవకాశాన్ని, వినియోగించుకోవాలన్నారు. మూడు నెలలు నిర్వహించే శిక్షణలకు తప్పక అందరు హాజరు కావాలని, ఈ సంవత్సరం సేవాసమితి ద్వారా రెండు టైలరింగ్ కోర్సులు, రెండు మగ్గం కోర్స్ మూడు బ్యుటిషియన్ కోర్సు ద్వారా 175 మంది మహిళలకు శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. తదుపరి సింగరేణి సేవా సమితి వారు, ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన వ్రాత పరీక్షల్లో ఉత్తీర్ణులు అయిన వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. విజిలెన్స్ వారోత్సవాల సందర్భంగా సేవా సమితి ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో సేవా అధ్యక్షురాలు, సేవా సమితి సభ్యులు, శిక్షకులు అందరు కలిసి 'పౌరుల సమగ్రతా ప్రతిజ్ఞ' చేశారు. ఈ కార్యక్రమంలో డి.జి.యం.(పర్సనల్) జి.వి.మోహన్ రావు సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, సేవా సహాయ కార్యదర్శి సులక్షణ, సేవా సమితి సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

## గిరిజన్ పెట్రోల్ బంక్ లో కల్తీ పెట్రోల్.. పెట్రోల్ కు బదులు నీరు వచ్చిన వైనం..

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** మండల కేంద్రంలోని గిరిజన్ పెట్రోల్ బంక్ లో ద్విచక్ర వాహనం లో పెట్రోల్ పోయించుకుంటే 70 శాతం పెట్రోల్ లో నీరు కలసిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది బాధితుడు వివరాలు ప్రకారం అశ్వారావుపేట మండలం మావిళ్లవారిగూడెం గ్రామానికి చెందిన ఖలీల్ అనే వ్యక్తి పట్టణంలో ఉన్న గిరిజన్ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ లో 190 రూపాయల పెట్రోల్ అతని ద్విచక్ర వాహనంలో పోయించాడు ఈ క్రమంలోనే అర కిలోమీటర్ వెళ్లిన తరువాత వాహనం ఆగిపోయింది ఎంత సేపటికి స్టార్ట్ కాకపోవడం తో స్థానిక మెకానిక్ వద్దకు వాహనాన్ని నెట్టుకుంటూ వెళ్ళేడు వాహనాన్ని పరీక్షించిన మెకానిక్ పెట్రోల్ లో ఏమైనా నలకలు ఉన్నాయా అని పెట్రోల్ బయటకు తీయగా తీసిన పెట్రోల్ లో 70 శాతం నీరు ఉండడంతో బండి యజమాని బిత్తర పోయాడు బాటిల్ లో తీసిన పెట్రోల్ బంక్ వద్దకు తీసుకువెళ్లి పెట్రోల్ పోసిన వ్యక్తిని ప్రశ్నించగా నిర్లక్ష్య సమాధానం చెప్పడంతో పెట్రోల్ బాధితుడికి బంక్ లో పనిచేస్తున్న వ్యక్తి మధ్య వాగ్వి వివాదం జరిగింది కల్తీ పెట్రోల్ తో మోసపోయిన బాధితుడు



న్యాయం చేయాలనీ మీడియాను ఆశ్రాయించాడు..

**జీసీసీ మేనేజర్ ఫోన్ లిఫ్ట్ చేయలేదు..**

విషయాన్నీ జీసీసీ మేనేజర్ కు తెలియచేయాలనీ చేరవాణి ప్రయత్నం చేయగా అందుబాటులో లేకపోవడం వలన మేనేజర్ దృష్టికి సమస్య వెళ్లలేదు.. స్థానికులు పెట్రోల్ కు బదులు నీరు పోస్తున్న బంక్ యాజమాన్యం పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..

## ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు





భారీ సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)**- తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, పౌర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేకును జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు దారం గోవిందరెడ్డి, మాలోత్ బోజ్యా నాయక్ కట్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలకు, అభిమానులకు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ జిల్లా సభ్యులు బోర్రా సురేష్, మాజీ ఎంపీటీసీ లంక విజయలక్ష్మి, మండల నాయకులు నల్లమోతు రమణ, గుగులోత్ బాబు, గాదె శివప్రసాద్, కేశబోయిన నరసింహారావు, ఎస్డి రసూల్, ఇంజం అప్పారావు, సంకా శంకర్, ఫజల్ బక్షి, చలపతిరావు, మునగాల వెంకటేశ్వర్లు, బదుగు శంకర్, మెకానిక్ చారి, వేముల కోటి, మహేష్, రామిశెట్టి వెంకటేశ్వర్లు, నున్న వెంకటేశ్వర్లు, బానోత్ రాముడు, పసుపులేటి రాధాకృష్ణ, కడియాల పుల్లయ్య, అన్వర్, ఇమ్రాన్, వసీం, నాగుల్ మీర, చిన్నబ్బాయి, నిమ్మగడ్డ శీను, ఎస్డి సైదా, ఇస్లావత్ రుక్మిణి, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## టేకులపల్లిలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**- మండల కేంద్రంలో సోమవారం రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ముందుగా కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులూ కోరం సురేందర్, మండల అధ్యక్షుడు భూక్యా దేవనాయిక్, మూడు సంజయ్, గద్దం మధురెడ్డి, మోకాళ్ళ పోశాలు, ఇస్లావత్ రెడ్యా నాయక్, సర్దార్, అఫ్రోజ్, బోడ సరిత, బండ్ల రజిని, బానోత్ పూర్ణ, చంద్రకళ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేక పాదయాత్ర కు స్వాగతం పలికిన మాల మహానాడు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**- రాష్ట్ర మాల మాహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ పాదయాత్ర ఇల్లందుకి విచ్చేసిన సందర్భంగా ఇల్లందు డివిజన్ అధ్యక్షుడు కాలె పుల్లయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులు ర్యాలీ వెంట పాదయాత్ర చేస్తూ బస్టాండ్ సెంటర్లలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు .ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పూల రవీందర్, ఇల్లందు డివిజన్ అధ్యక్షులు కాలె పుల్లయ్య , గూడ బాబురావు, జ్ఞాన సుందరం, పండగ ప్రసాద్, వేమూరి సాల్మన్ రాజు, చంద ప్రవీణ్ కుమార్, అబ్బూరి సునీల్ ,చెలిమెల బాబు, మేడేపల్లి బాబురావు , గడ్డి శ్రీను , గండమల్ల రామకృష్ణ , సాపాటి రాజు, జయ బాబు , మంచాల జాన్ బాబు లు పాల్గొన్నారు.

## బ్రిటిష్ పాలనను మరిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులు..

### ప్రభుత్వం పై మాజీ ఎమ్మెల్యే మెచ్చా ఫైర్..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** - ఎన్నికల సమయంలో పొద్దుపోని వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తర్వాత ప్రజలను విస్మరించి ఇదేమిటని అడిగిన వారిపై అక్రమ కేసులు బనాయించి బ్రిటిష్ కాలం నాటి పరిపాలన కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తు చేస్తుందని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై సోమవారం ఆయన మండల కేంద్రంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చోద్యం చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజల గొంతుకై ప్రశ్నిస్తున్న బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పై కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని అన్నారు. నీచ రాజకీయాలు మానుకోకపోతే రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఘాటుగా స్పందించారు. ఓటు వేసి గెలిపించిన పాపానికి ప్రజలకు నరకం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజా సంక్షేమ పథకాలను తుంగలో తొక్కి ప్రజలు ఉసురు పోసుకుంటున్నారని అన్నారు. మహిళలకు రూ 2500లు, కళ్యాణ లక్ష్మి పథకంలో బంగారం కూడా ఇస్తానని ప్రగల్బాలు పలికి ప్రజలను మోసానికి గురిచేసిందన్నారు. కొట్లాడి తెచ్చిన తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వ పీడ అంటుకుందని రానున్న రోజులలో కాంగ్రెస్ పాలనకు చరమగీతం పడతావని విమర్శించారు. సమస్యలో పరిష్కరించాలంటూ తాళ్లపాయి ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానం లేకుండా అక్రమ అరెస్టులకు గురి చేశారని వాపోయారు. రాష్ట్రంలో ఇలాగే దుర్మార్గపాలన కొనసాగితే మరల నక్సలైట్లు పుట్టుకొస్తారని హెచ్చరించారు. చేసిన వాగ్దానాలు అమలుపరిచి ప్రజల మధ్యకు వెళ్లాలని సవాలు విసిరారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, బిఆర్ఎస్ పట్టణ నాయకుడు యార్లగడ్డ శ్రీనివాసరావు, పసుమర్తి వీరేశ్వర రావు, తదితర నాయకులు పాల్గొన్నారు..

## మంత్రి పొంగిలేటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )**- తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు సమాచార, గృహ నిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ హైదరాబాదులోని మంత్రి నివాసంలో శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భారీ కేకు కట్ చేసి పండుగ చేసుకున్నారు .

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి..

### మరొకరికి గాయాలు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**- టేకులపల్లి ,గుండాల మండలాల మార్గమధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరికి గాయాలైన సంఘటన సోమవారం జరిగింది. బోడుఎస్ఐ శ్రీకాంత్ కథనం ప్రకారం ఇల్లందు మండలం పోలారం నుండి మద్రిగూడెం మీదుగా టేకులపల్లి వస్తున్న భద్రుతండా గ్రామానికి చెందిన భూక్య. గణేష్ (29) నానమ్మతో కలిసి టేకులపల్లి కుబైక్ పై వస్తుండగా, కాచనపల్లి స్పోర్ట్స్ స్కూల్ పీ ల్లలను తీసుకొని 30 మంది పిల్లలతో వెళ్తున్న బొలెరో వాహనం టేకులపల్లి మండలంలోని రామచంద్రుని పేట గ్రామపంచాయతీ లోని తోలెం రామయ్య గుంపు సమీపంలో ఢీకొనడంతో భూక్య. గణేష్ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుని నాయనమ్మ భూక్యా సేవిరి పరిస్థితి విషమంగా ఉండటంతో 108 లో ఇల్లెందు ఆస్పత్రికి తరలించి , కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నర్సాపురంలో పొంగులేటి పుట్టినరోజు వేడుకలు



బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి అభిమానాన్ని చాటుకున్న గోపాలరెడ్డి



**జూలూరుపాడు సూర్య( మేజర్ న్యూస్)** మండల పరిధిలోని పడమటి నరసాపురం గ్రామంలో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.పొంగులేటి వీరాభిమాని,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు లేళ్ల గోపాలరెడ్డి ఆధ్వర్యంలో పొంగులేటి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాణసంచా కాల్చి,కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.గోపాలరెడ్డి మాట్లాడుతు శ్రీనివాసరెడ్డి రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలకు అండగా ఉండి,వారి సమస్యలు పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తు రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాలు పొందారని తెలిపారు.వారి కష్టాలలో తొలగెందుకు పాటుపడి ప్రజల అభిమానంతో ఈ స్థాయికి ఎదిగారని తెలిపారు.పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజల ఆశీర్వాదంతో ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని,రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ గోపాల రెడ్డి పొంగులేటి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాదావత్ హరీష్,భూరం రమేష్, ఉగ్గం రామకృష్ణ,అజ్జు, కరిముల్లా,శ్రీకాంత్,చంటి,శివ,కొదుమూరి సతీష్,గోసు రామారావు,గురు ప్రసాద్,కోటీ,పులి,రవి,వీరస్వామి,జానీ, పాషా,హన్ను, బుడ్డా,పవన్,రామయ్య,నరసింహారావు, నవీన్ రెడ్డి,గుడిమెట్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు










**సుజాతనగర్ సూర్య,(మేజర్ న్యూస్ )** – జనహృదయనేత, పేద ప్రజల పాలిట ఆశాజ్యోతి, రాజకీయ దురంధరుడు రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు కొత్తగూడెం నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా జరిగాయి. సుజాతనగర్ మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సేవలు మరువలేనివని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే మహా నాయకుడని కీర్తించారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ నేనున్నానంటూ ధైర్యం ఇచ్చే ఏకైక నాయకుడు పొంగులేటి అని కొనియాడారు. పదవిలో ఉన్న లేకున్నా నిరంతరం పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, మరింతగా ప్రజలకు సేవ చేసే భాగ్యం వారికి కల్పించాలని, రాబోవు రోజుల్లో రాజకీయంగా అనేకమైన ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, మాజీ ఏఎంసి చైర్మన్ భూక్యా రాంబాబు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లింగం పిచ్చిరెడ్డి, మాజీ రైతు సమితి చైర్మన్ భాగం మోహన్ రావు, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, సీతయ్య, బానోత్ రామ్నాధం, భూక్యా భద్రు, జిల్లా,మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నారాయణపురం స్కూల్‌లో విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్స్ పంపిణీ

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు నారాయణపురం హైస్కూల్ లో మడకం ఆంధ్రయ్య(వీరాజు ) ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరవ తరగతి మరియు పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పెన్స్, ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పరిటాల సందీప్ కుమార్, చందా సతీష్, చందా పెద్ద రామారావు, పెద్దపూడి సత్యవతి, సవరం సుబ్బారావు, ఆకుల పెద్ద శ్రీను, పడాల నరసింహారావు, చందా మహేష్, కూకటి రామారావు, పసుపులేటి రామారావు, తదితరులు పాల్గొన్నారు.



# వైద్యశాలలో రికార్డులను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో రికార్డులను జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిబ్బందికి తగు సూచనలు చేశారు. సరిపడా వ్యాక్సిన్ నిల్వలు ఉన్నాయా లేవా అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించి ,వివిఎం తనిఖీ చేశారు. మండలంలో నమోదవుతున్న జ్వర పీడితుల వివరాలు అడిగి తెలుసుకొని, ఇబ్బంది ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో కాన్పుల సంఖ్యను పెంచాలని ,గర్భిణీల నమోదు చాలా తక్కువగా ఉందని,మెరుగుపరచుకోవాలని, క్షేత్రస్థాయిలోని సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని సూచించారు. ఆస్పత్రిలోని సిబ్బంది కొరతను డిఐఓ దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించవలసిందిగా వైద్యాధికారి డాక్టర్ దినేష్ కోరారు. ఈ కార్యక్రమంలోఆయుష్ వైద్యాధికారిణి విజయ శ్రీ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్లు గుజ్జ విజయ, కౌసల్య సింగ్ ,ధర్మపురి రవికుమార్, నాగలక్ష్మి ,కిరణ్, కుమారి ,హారిక ,ల్యాబ్ టెక్నీషియన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఏఐపికెఎస్ ధర్నా



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం ( ఏఐపీకేఎస్ ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అశ్వారావుపేట మండల తహశీల్దార్ కార్యాలయం ఎదటు సోమవారం ధర్నా నిర్వహించి డిటికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కంగాల కన్నయ్య, మండల అధ్యక్షుడు పండ ముత్యాలు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఖరీఫ్ పంటలన్నిటికీ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన కనీస మద్దతు ధరలు నిర్ణయించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలన్నారు. అలాగే వ్యవసాయ మార్కెట్లలో దళారుల అక్రమ దోపిడీని అరికట్టాలని, తేమ పేరుతో పంట ధరలు తగ్గించరాదని, అకాల వర్షాలకు తడిచిన పత్తి, వరి, మొక్కజొన్నలను ప్రభుత్వం ఎంఆర్‌పి ధరకే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అలాగే షరతులు లేకుండా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రైతులకు రూ. 2లక్షల రుణమాఫీలు చేయాలని అలాగే రైతు భరోసా ఖరీఫ్ – రబీ కలిపి రూ. 15 వేలు రైతుల ఖాతాలో వేయాలన్నారు. దొడ్డు సన్న ధాన్యంతో పాటు అన్ని పంటలకు రూ. 500లబోనస్ చెల్లించాలని, అలాగే 58 సంవత్సరాలు నిండిన రైతులకు, వ్యవసాయ కార్మికులకు పెన్షన్ నెలకు రూ. 10వేలు ఇవ్వాలని, రైతు బీమా, పంటల బీమాకు ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి అమలు చేయాలని, ధరణి సమస్యలు పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో రైతులకు అనేక హామీలిచ్చి గెలిచిన రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతులను అన్ని విధాలుగా అందుకోవాలని, హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్, వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణ్ రావు, దర్మల శ్రీరాములు, కంగాల భూలక్ష్మి, కుంజా అర్జున్, కవిత, సింగమ్మ పాల్గొన్నారు.

# పేటలో మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు





**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణం సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కేక్ కట్ చేసి పలువురికి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ క్రమంలో మండల నాయకులు పొంగులేటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మ రాంబాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, సుంకవల్లి వీరభద్రరావు, జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, కానూరి మోహనరావు, వేముల ప్రతాప్, కోలా లక్ష్మీనారాయణ, ఆళ్ల సత్యనారాయణ, మిండ హరిబాబు, తగరం ముత్తయ్య, శంకర్, శేఖర్, రామస్వామి, ఆళ్ల నాగేశ్వరరావు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పాల్వంచలో పొంగులేటి జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు

### రక్త దానం చేసిన కొత్వాల



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఒక వ్యక్తి కాదు శక్తి అని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పొంగులేటి జన్మదినం సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. జగన్నాథపురంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి లో బర్త్ డే కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు రొట్టెలు పంచిపెట్టారు. రక్త దాన శిబిరం నిర్వహించి, కార్యకర్తలు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ పొంగులేటి సామాన్య కార్యకర్తగా రాజకీయ జీవితం ఆరంభించి పార్లమెంట్ సభ్యునిగా, రాష్ట్ర మంత్రిగా అంచెలంచలుగా ఎదిగారని కొత్వాల అన్నారు. అనంతరం పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరం లో కొత్వాల రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు జాలె జానకి రెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, బరపటి వాసుదేవరావు, మహిపతి రామలింగం, ఎస్ వి ఆర్ కే ఆచార్యులు, కాల్వ భాస్కర్ రావు, బద్ది కిషోర్, సాదం రామకృష్ణ, బాలినేని నాగేశ్వరరావు, వై. వెంకటేశ్వరరావు, చింతా నాగరాజు, కందుకూరి రాము, జాలె కరుణాకర్ రెడ్డి, పాబోలు నాగేశ్వరరావు, కాపర్తి వెంకటా చారి, ఎస్ కే చాంద్ పాషా, శాంతి వర్ధన్, గంధం నరసింహారావు, వాసుమల్ల సుందర్ రావు, సందు ప్రభాకర్, గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు..







**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సమాచార రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళ నాయకురాలు పొలెబోయిన శ్రీవాణి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, సిబ్బందికి పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పొంగులేటి జన్మదిన వేడుకలు




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఇల్లెందు మండల, పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ ఇల్లందు మండల అధ్యక్షులు పులి సైదులు ఆధ్వర్యంలో భారీ కేక్ ను కట్ చేసి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల అధ్యక్షులు పులి సైదులు, పట్టణ అధ్యక్షులు డానియల్ మాట్లాడుతూ పేదల పెన్నిధిగా రాష్ట్రంలోనే పేరుగాంచిన శీనన్న జన్మదిన వేడుకలను ఇల్లందు పట్టణంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం శీనన్న అనేక కార్యక్రమాలు నిర్వహించారని, భవిష్యత్తులో శీనన్న నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వారన్నారు.

# పహాణి నకల్‌పై రుణం పొందిన రైతులకు రుణమాఫీ చెయ్యాలి



### కాంగ్రెస్ హామీలను అమలు చేయకుండా పబ్బం గడుపుతోంది

### బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి వ్యాఖ్య

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలను అమలు చేయకుండా పబ్బం గడుపుతోందని బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డి వ్యాఖ్యనించారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో,ఎన్నికల అనంతరం రైతులకు రూ 2 లక్షలు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయకుండా మోసం చేస్తుందన్నారు. పహాణి నకల్ పై బ్యాంకుల్లో రుణం పొందిన రైతులు నేటికి మాఫీ జరగక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రూ 2 లక్షలకు పైబడి ఉన్న మొత్తాన్ని కడితే ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం,మంత్రులు పదేపదే చెప్పిన మాటలు నమ్మిన రైతులు రూ 2 లక్షల పైనున్న డబ్బులు కట్టినా,ఇంతవరకు మాఫీ చేయలేదన్నారు. పంటలకు పెట్టుబడి పెట్టాల్సిన రోజుల్లో, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నదని, కాంగ్రెస్ పార్టీ హామీలను నమ్మి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు, వ్యవసాయ కూలీలు కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ స్థానాల్లో గెలిపించారని, కాంగ్రెస్ ను గెలిపించిన వారినే మోసం చేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం పంటలు అతివృష్టి, అనావృష్టి వల్ల పంట నష్టపోతే పూర్తి నష్టపరహారం కొరకు ఫసల్ బీమా పథకాన్ని ప్రవేశపెట్టినా, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడంతో అకాల వర్షాలకు నష్టపోయిన రైతుల పంటకు నష్టపరిహారం అందలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం పత్తికి రూ 7500లు మద్దతు ధర ఇస్తు,దాని తోడు రాష్ట్ర ప్రభుత్వం పత్తి పంటకు రూ 500 లు బోనస్ ఇస్తానని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పారని, ఆ బోనస్ రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేసారు. రైతులకు భూ సమస్యల పరిష్కరించకుండా భూమాత అనే యాప్ తెస్తున్నామని చెబుతూ కాలయాపన చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్,నియోజకవర్గ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, నున్న రమేష్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్,మండల కార్యదర్శి భూక్య రమేష్, సిరిపురపు గోపాలరావు, వందనపు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలి



### నిరుద్యోగులకు స్టడీ సెంటర్ ఏర్పాటు చెయ్యాలి..

### అడిషనల్ కలెక్టర్ ను కలిసిన ఆదివాసి జేఏసీ నాయకులు.

### సానుకూలంగా స్పందించిన అధికారులు.

**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్ )–** మండల ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం గ్రీవెన్స్ లో అడిషనల్ కలెక్టర్ ను ఆదివాసీ నాయకులు సోమవారం కలిసి పలు సమస్యలపై విన్నవించారు. ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ మండల అధ్యక్షులు పోలేబోయిన వెంకటనారాయణ మాట్లాడుతూ పూర్తి ఏజెన్సీ ప్రాంతం అయినా కరకగూడెం మండలంలో గిరిజనులు నివసిస్తున్నప్పటికి ఏజెన్సీ మా హక్కులు, చట్టాలు పూర్తిగ హరించుకుపోయే ప్రమాదం కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో నిరుపేద గిరిజనులే నివసిస్తున్నప్పటికి ఏమైనా కార్యక్రమాలు, ఆదివాసీ సంఘాలు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్న సరైన సభా ప్రాంగణం లేక ఇబ్బందులు ఎదురుకుంటున్న ఆదివాసీలకు ఈ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన కమ్యూనిటీ హల్ నిర్మాణంకు అలాగే ఆదివాసీ నిరుద్యోగులకు స్టడీ సెంటర్‌ను చేయుటకు ప్రభుత్వ అధీనంలో ఉన్నటువంటి భూమిని సర్వే చేసి ఆదివాసీ సంఘాలకు అప్పగించాలని కలెక్టర్‌ను కోరారు. అదే విధంగా కరకగూడెం, చిరుమల్ల గ్రామాల మధ్య ఉన్నటువంటి పెద్దవాగు బ్రిడ్జికి శాశ్వత పరిష్కారం చూపాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి కలం సాంబమూర్తి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు పాయం నరసింహారావు, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు సుతారి నాగేశ్వరావు, ఆదివాసీ జేఏసీ ప్రచార కార్యదర్శి పోలేబోయిన సర్వేశ్వరావు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు





రోగులకు పండ్లు పాలు వితరణ.

**ఆళ్ళపల్లి, సూర్య(మేజర్ న్యూస్)** రాష్ట్రరెవెన్యూ హౌసింగ్ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆళ్లపల్లి, మర్కోడు బస్టాండ్ సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, మాజీ ఎంపీపి పెండకట్ల పాపరావు, మహమ్మద్ హతహార్, గొగ్గెల కాంతు, తులం ముత్తిలింగం, కరకపల్లి సుధాకర్, బూరుగడ్డ నగేష్, ఎస్ సి సెల్ నాయకులు నడకతాటి శ్రీను, పాయం సత్యనారాయణ, కొమరం చంద్రం, తెలగాని సందీప్, భతిని శ్రీధర్, భరత్ రవి, వీరభద్రచారి, ముప్పారపు రాము, సుగుణ, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురై దుక్కిటేద్దు మృతి



**ఆళ్ళపల్లి, సూర్య(మేజర్ న్యూస్)** మండల కేంద్రానికి చెందిన మద్దెల రాములు అనే రైతు కు చెందిన దుక్కిటెద్దు తన సొంత పొలంలో పాము కాటుకు గురై తెల్లవారు జామున మృతి చెందింది. బాధిత రైతు మద్దెల రాములు తెలిపిన వివరాల ప్రకారం రోజు లాగానే తన సొంత పొలంలో ఎద్దులు కట్టేశానని తెల్లవారి చూస్తే మృతి చెందింది ఉందని తెలిపారు. మృతి చెందిన ఎద్దును పశు వైద్యాధికారి జెట్టి వివేక్ సూచనల మేరకు పశు వైద్యశాల సంచాలకులు రోళ్ళ కంటి రమేష్ బాబు ఘటన స్థలానికి చేరుకొని ఎద్దును పరిశీలించి పాము కాటు గురై మృతి చెందినట్లు నిర్ధారణ చేశారు అనంతరం రెవిన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ 45వేలు ఉంటుందని తెలిపారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ బుల్లిబాబు ,మృతిచెందిన దుక్కిటెద్దు అంచనా విలువ ధ్రువపత్రాలను రైతు మద్దెల రాములకు అందజేశారు.

# "సమగ్రత సంస్కృతి–దేశ పురోభివృద్దే వారోత్సవాల ముఖ్యోద్దేశమని





## సింగరేణి విధ్యాసంస్థలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) –** "సమగ్రత సంస్కృతి–దేశ పురోభి వృద్ధి అనే నివాదం ఈ సంవత్సరపు విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముఖ్యోద్దేశమని జిఎం (ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాదరావు, జిఎం(ఐఏ) జి.వేంకటరమణలు అన్నారు. సోమవారం సింగరేణి ప్రధాన కార్యాలయములో జిఎం (ఈ ఎం) విజిలెన్స్ కే.ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిఎం(ఐఏ) జి.వేంకటరమణ పాల్గొని మాట్లాడారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు ఈ నెల 28 నుండి నవంబర్ 3 వ తేదీ వరకు సింగరేణి కంపెనీ వ్యాప్తంగా అన్ని ఏరియాల గనులు, డిపార్ట్మెంట్లు, సింగరేణి సూపర్ బజార్ లు, సింగరేణి విధ్యా సంస్థలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. అందులో భాగంగా "సమగ్రత సంస్కృతి–దేశ పురోభి వృద్ధి అనే నివాదం ఈ సంవత్సరపు విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముఖ్యోద్దేశమని, ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహనా వారోత్సవాల ప్రారంభానికి ముందు నుండే ఆగష్టు 16 నుండి నవంబర్ 15 వరకు కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. అందులో భాగముగా ఉద్యోగుల సామర్ధ్య పెంపుదలకు, సర్క్యులర్ నవీనకరణకు, నైతిక విలువలపై శిక్షణలు ఇచ్చుటకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. మనం మన చేసే ప్రతీ పనిలో నీతి నిజాయితీ, పారదర్శకత అవసరం అని దాని ద్వారా మన సంస్థకు, దాని ద్వారా రాష్ట్రానికి మరియు దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. విజిలెన్స్ విభాగం కూడా సింగరేణి సంస్థలో అంతర్భాగమని, ఇది సంస్థలో శ్రేష్టతని తీసుకురావటానికి కృషి చేస్తుందని తెలిపారు. సంస్థ లో నిబద్ధతతో పని చేయటం ద్వారా సంస్థ అధిక లాభాలను పొంది దానిలో ఉద్యోగులు కూడా భాగస్వామ్యులు అవుతారు. మన సంస్థలోని ఉద్యోగులందరూ నిబంధనల మేరకు పనిచేస్తూ తమ విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ సంస్థలోని ఉద్యోగులు తమ చుట్టు ప్రక్కల జరిగే అవినీతి అక్రమాలపై ఉదాసీన వైఖరి చూపకుండా, సంబంధిత ఉన్నతాధికారులకు ధృష్టికి తీసుకొచ్చి అట్టి వాటిని ప్రారంభదశలోనే అరికట్టే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భముగా సంస్థ ఛైర్మన్, డైరక్టర్ ఎన్.బలరామ్ ఖచ్చితమైన సమాచారం ఇచ్చిన వారికి రూ.10 వేల నజరానను కూడా ప్రకటించిన సంగతి గుర్తు చేశారు. అవినీతి వలన జరిగే దుష్ప్రభావాల గురించి పౌరులకు అవగాహన కల్పించాలని దీని ద్వారా మన సమాజం మెరుగుపడి ఉత్తమ ఫలితాలు వస్తాయని ఇదే ఈ విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ముఖ్యఉద్దేశమన్నారు. ఈ వారం రోజులే కాకుండా జీవితాంతం అవినీతి రహితంగా ఉండాలని, ఈ అవగాహన కార్యక్రమాల ద్వారా సంస్థలోని ఉద్యోగులందరూ వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరు చైతన్యవంతులై అవినీతిని నిర్మూలించాటానికి తమవంతు సహాయ సహకారాన్ని అందించాలని కోరారు. అనంతరం అడిషనల్ మేనేజర్ విజిలెన్స్ షాకీర్ మొహినుద్దీన్ విజిలెన్స్ ప్రతిజ్ఞ ను ఉద్యోగులతో చేయించారు. ఈ కార్యక్రమములో జిఎం (ఐఏ) జి.వేంకట రమణ, జిఎం విజిలెన్స్ (ఈ ఎం) కే.ప్రసాదరావు, గుర్తింపు సంఘం బ్రాంచ్ ఎస్వి రమణమూర్తి, సెక్రటరీ సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎం.విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, విజిలెన్స్ ఆఫీసర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

# విద్యా, వైద్యం పేద ప్రజలకు అందుబాటులో ఉండాలి





## ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గవీటి సరళ

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** విద్యా, వైద్యం పేదప్రజలకు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గ వీటి సరళ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కొత్తగూడెం పట్టణంలో ఐద్వా రాష్ట్ర మహాసభలు ఘనంగా నిర్వహించడం జరిగిందని, మహాసభల్లో జిల్లా ప్రస్తుత నిర్మాణము భవిష్యత్తులో ఇంకా పెంపొందించుకుంటామని చర్చించుకోవడం జరిగిందన్నారు. మహాసభల్లో అనేక రకాల కర్తవ్యాలు తీసుకొని విద్యా వైద్యం పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని, మహిళల కు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. హక్కు చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని, డ్వాక్రా రుణాలు వడ్డీ లేకుండా ఇవ్వాలని, యువత డ్రగ్స్ బారిన పడకుండా జాగ్రత్త తీసుకోవడానికి భవిష్యత్ కార్యాచరణ చేపడతామని మహాసభల్లో చర్చించుకోవడం జరిగిందన్నారు. ఈ మహాసభలకు కొత్తగూడెం జిల్లాలో ఉన్న వ్యాపార వర్గాలు మేధావులు అనేక వర్గాల ప్రజలు మహాసభలు విజయవంతరానికి సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షులు సందకూరి లక్ష్మి, నాదెండ్ల లీలావతి, అమల జయ, గంగ, సంధ్య, వాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోడెం ముత్యమాచారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంబోయిన ముత్తయ్య మాజీ ఎంపీపీ చాట్ల పద్మ, మాజీ ఎంపీటీసీ కల్తీ కృష్ణారావు, ముత్తాపురం మాజీ సర్పంచ్ పూనెం సమయ్య, రోళ్లగడ్డ మాజీ సర్పంచ్ అజ్మీరా మోహన్, ముత్తాపురం మాజీ ఉప సర్పంచ్ మోకాళ్ళ శంకర్, పిఎస్ఆర్, పివిఆర్ యువసేన మండల యువజన నాయకులు దార అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈసం పాపారావు, మోకాళ్ళ బుచ్చయ్య, వాంకుడోత్ రమేష్, పూనెం లక్ష్మి, సనప సీతారాములు, దుగ్గి రమేష్, జర్పుల సక్రు, పాయం గణేష్, సుతారి చంటి, వట్టం కృష్ణారావు, ఎస్కె వాజీద్ పాషా, కీసరి సాగర్, ఉడుగుల శ్రీను, బొబ్బిలి పవన్, సోషల్ మీడియా ఇంచార్జ్ మండలోజు కిరణ్ పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటికి వినుత్న రీతిలో శుభాకాంక్షలు తెలిపిన అభిమాని




**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ ఉద్యమకారుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమాని బత్తిని రాజశేఖర్ సోమవారం మంత్రి పొంగులేటికి వినూత్న రీతిలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రామవరంలోని స్థానిక గురుకుల పాఠశాల విద్యార్థినులతో హ్యాపీ బర్త్ డే పొంగులేటి శీనన్న అంటూ వందలాదిమంది విద్యార్థులను కూర్చోబెట్టి ఆకర్షించేలా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగులేటి పై ఉన్న తన అభిమానాన్ని ఈ రకంగా చాటుకున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతగా పొంగులేటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు. స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఎంతోమంది పేద కుటుంబాలను పొంగులేటి ఆదుకున్నారని తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడలో మున్ముందుకు యువత సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సహకరించిన గురుకుల విద్యార్థినులకు సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనిగరపు అజయ్ కుమార్, మొగరం శివ, ఎస్కే పాషా, సందీప్ కుమార్ ముఖ్యులు పాల్గొన్నారు.

## సామాజిక ఆర్థిక సర్వే పై అధికారులతో సమావేశం



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని అన్ని పంచాయతీల్లో నవంబర్ 4వ తేదీ నుంచి జరగనున్న సామాజిక ఆర్థిక సర్వే ని పకడ్బందీగా నిర్వహించాలని, మండల తహశీల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. చంద్రుగొండ ఎంపీడీవో సమావేశం మందిరంలో సోమవారం సామాజిక ఆర్థిక సర్వే పై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 9వేల ఇల్లు ఉన్నాయని. ఇంటింటికి వెళ్లి సర్వే నివేదిక పూర్తి చేయాలన్నారు. 150 ఇళ్లను ఒక బ్లాక్ గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోజుకు 10 ఇల్లు తిరిగి సర్వే చేయాలన్నారు. 15 రోజుల్లో 150 ఇల్లు పూర్తి చేయాలన్నారు. 60 మంది ఎన్యుమరేటర్లను నియమించినట్లు తెలిపారు. సర్వేలో 75 ప్రశ్నలుంటాయని ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీఓ ఖాన్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుజాత, రాణి, ఏఎస్ఓ భాగ్యలక్ష్మి, ఐకెపి ఎపిఎం సంతోష్, పంచాయతీ సెక్రెటరీలు ఐకెపి సీసీలు పాల్గొన్నారు. ఇన్యుమరేటర్లుగా అంగనవాడి టీచర్లు, ఐకెపి సీసీలు, పంచాయతీ సెక్రెటరీలు, సర్వే నిర్వహిస్తారని తెలిపారు.ద

## చిన్నారి యశస్వి పుట్టినరోజు సందర్భంగా అనాధలు వృద్ధులకు అన్నదానం.



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రానికి చెందిన తులం నాగరాజు వెన్నెల దంపతుల కుమార్తె యశస్వి పుట్టినరోజును పురస్కరించుకొని కొత్తగూడెంలోని శ్రీ స్నేహలత సంధ్యలత అనాధ శరణాలయంలో అనాధలు వృద్ధులకు అన్నదానం నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు తూముల సదానందం మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ అనేక వేడుకలను ఎంత డబ్బు ఖర్చు పెట్టామా, ఎంత ఘనంగా జరిగిందా అని ఆలోచిస్తున్న రోజుల్లో కూతురు పుట్టిన రోజు సందర్భంగా అనాధలకు ఒక పూటైనా ఆకలి తీర్చాలని ఆలోచన నాగరాజు వెన్నెల దంపతులకు రావడం అభినందించాల్సిన విషయం అన్నారు. ప్రతి ఒక్కరూ నాగరాజు వెన్నెల దంపతులను ఆదర్శంగా తీసుకుని మీరు చేసే వేడుకల లో అనాధలకు అభాగ్యులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి మానవత్వం చాటుకోవాలన్నారు. అనంతరం తులం నాగరాజు మాట్లాడుతూ తమ పాప యశస్వి వేడుకలను అనాధ శరణాలయంలో నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంత ఖర్చు చేసి వేడుకలు నిర్వహించిన రాని ఆత్మ తృప్తి ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడంలో కలిగిందన్నారు. ఈ అవకాశాన్ని అదృష్టాన్ని కల్పించినటువంటి శ్రీ స్నేహలత సంధ్యలత శరణాలయ నిర్వాహకులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు అవదుర్తి రాజేష్, రేఖ చిక్కు, తదితరులు పాల్గొన్నారు.



# స్కిల్ యూనివర్శిటీలో ప్రవేశాలకు గడువు తేదీ పొడగించాలి

**నేటి తో ముగియనున్న గడువు**

**పని చెయ్యని హెల్ప్ లైన్ నెంబర్**

**మైనార్టీ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా**



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం యువతలో నైపుణ్యం పెంచి,మెరుగైన అవకాశాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ' లో అందిస్తున్న పలు కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవటానికి గడువు తేదీని నెల రోజుల పాటు పొడిగించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ హెల్త్‌కేర్, స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ అండ్ లైఫ్ సైన్సెస్, స్కూల్ ఆఫ్ లాజిస్టిక్స్, ఇ-కామర్స్ వంటి విభాగాల్లో పలు కోర్సులను అందిస్తున్నందున ఈ కోర్సులో ప్రవేశాలకు యువతకు అవగాహన లేని కారణంగా అధికారులు కూడా ప్రచారం నిర్వహించనందున, యూనివర్సిటీ వారు ఇచ్చిన హెల్ప్ లైన్ నంబరు కూడా పని చేయని కారణంగా అనేక మంది అర్హులైన విద్యార్థులు ప్రవేశాలు పొందలేక నష్ట పోయే అవకాశం ఉన్నదని, ప్రభుత్వం వెంటనే స్పందించి గడువు తేదీని ఒక నెల రోజుల పాటు పొడిగించి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా అందిస్తున్న పలు కోర్సుల పట్ల అధికారుల అవగాహన కల్పించాలని కోరారు.

# మెడికల్ ఫ్రీ సీట్ సాధించిన విద్యార్థికి రూ 10 వేల ఆర్థిక సహాయం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ఆసిఫాబాద్ కాలేజీలో మెడికల్ ఫ్రీ సీట్ సాధించిన పాల్వంచ కి చెందిన పారాహకి పొంగులేటి పుట్టినరోజు సందర్భంగా నల్లా సురేష్ రెడ్డి రూ 10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమం లో సందుపట్ల శ్రీను, వందరోజుల శ్రీను, రామకృష్ణ రెడ్డి, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## సింగరేణి మహిళా కళాశాలలో ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణి కొత్తగూడెం జూనియర్, డిగ్రీ మహిళా కళాశాలల స్వర్ణోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా ప్రారంభించారు. కొత్తగూడెం సింగరేణి జూనియర్, డిగ్రీ మహిళా కళాశాల 1975 సంవత్సరంలో ప్రారంభించబడి 13-09-2025 నాటికి 50 వసంతాలు పూర్తి చేసుకొనున్న సంధర్భముగా కళాశాల ఆవరణలో వేడుకలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్, జిఎం(ఎఫ్ అండ్ ఏ) ఎం.సుబ్బారావు, ఏజిఎం ఈ అండ్ ఎం) మెయిన్ వర్క్‌షాప్ పి.రాజీవ్‌కుమార్‌లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. తొలుత ముఖ్య అతిథులు కళాశాల ఆవరణలో పావురాలను ఎగురవేసి, తదుపరి పర్యావరణ పరిరక్షణలో భాగముగా మొక్కలను నాటారు. అనంతరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భముగా కళాశాల విద్యార్థినులతో విజిలెన్స్ ప్రతిజ్ఞను చేపించారు. ఈ కార్యక్రమములో ఎడ్యుకేషనల్ సొసైటీ కరస్పాండెంట్ కే.సునిల్‌కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.సంధ్యారాణి, ఆద్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# జూలూరుపాడులో మంత్రి పొంగులేటి పుట్టినరోజు వేడుకలు





**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

**జూలూరుపాడు, సూర్య(మేజర్‌న్యూస్) –** రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకను జూలూరుపాడు మండల గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కేక్ కత్తిరించి కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తినిపించారు. అనంతరం పాపకొల్లు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన మంత్రి పొంగులేటి పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. పుట్టినరోజు వేడుకను ఉద్దేశించి వైరా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేద ప్రజల కష్టాల్లో పాలు పంచుకుని రాష్ట్రంలోనే అత్యంత ప్రజాదరణ పొందరని తెలిపారు. పొంగులేటి ట్రస్టును స్థాపించి ఉమ్మడి జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద ప్రజలకు తన ఆపన్న హస్తం అందించి,ఆదుకున్న మహానేత అని కొనియాడారు. తన అభిమానులు, కార్యకర్తలు, నాయకుల సహకారంతో జరిగింది అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ స్థానాల్లో గెలవడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రజల దీవెనలతో శ్రీనివాసరెడ్డి ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని,మరింత ఉన్నంత పదవులు నిర్వహించాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ దుద్దుకురి మధుసూదన్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు అల్లాడి నరసింహారావు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నున్న రంగారావు, నర్వినేని పుల్లారావు, ధారావత్ రాంబాబు,వేల్పుల నరసింహారావు, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, మాజీ ఎంపీపీ లాలు నాయక్, సపావట్ నరేష్,నున్న కృష్ణయ్య,లచ్చు నాయక్, రామకృష్ణ నాయుడు, ధర్మరాజుల సత్యనారాయణ, నిమ్మటూరి కనకయ్య,బానోత్ ఎర్ర బాబు, పూరేటి తిరుపతిరావు, చౌడం నరసింహారావు,ధర్మరాజుల సత్యనారాయణ, ఉసికెల వెంకటేశ్వరరావు, నిమ్మటూరి ముత్తయ్య, భూక్య ప్రసాద్, వాంకుడోత్ కిషన్ నాయక్,తోట శ్రీనివాసరావు,భూక్యా అమృ నాయక్,సునావత్ మోహన్ నాయక్, ధర్మరాజుల వెంకటనారాయణ, అజ్మీరా రాంబాబు, మాలోత్ స్వామి, భుఖ్యా చందా నాయక్, బానోత్ హనుమ, మహిళా నాయకులు ప్రియాంక, లక్ష్మి, రోజా తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ప్రతి మూడు నెలలకు ఎస్సీ, ఎస్టీల సమస్యలపై సమీక్ష

**తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య**

**నవంబర్ 12న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల లైజన్ సెల్ ప్రారంభం- సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్**




**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి మూడు నెలలకు ఒకసారి లైజన్ ఆఫీసర్లతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలని, ప్రమోషన్లు, పోస్టింగులలో ఈ వర్గాలకు ఎటువంటి అన్యాయం జరగకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో సోమవారం జరిగిన కమిషన్ సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సింగరేణి సంస్థ ఛైర్మన్ ,ఎండి ఎన్.బలరామ్, కమిషన్ సభ్యులు, సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్లు, ఉద్యోగ సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ అధికారులకు ప్రమోషన్లు కల్పించే కమిటీలలో, రక్షణ కమిటీలలో ఎస్సీ, ఎస్టీ కులాల నుంచి కనీసం ఇద్దరిని సభ్యులుగా చేర్చాలని సూచించారు. తద్వారా ఆ కులాల వారికి అన్యాయం జరగకుండా చూసి అవకాశం ఉంటుందన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ జాతికి చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన విగ్రహాలను ప్రతీ జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేయాలని, అవసరమైతే ఈ విషయంలో ప్రభుత్వం తరఫున మాట్లాడి సహకరిస్తామని వివరించారు. సింగరేణి సంస్థ ఛైర్మన్ గా ఉన్న ఎన్. బలరామ్ ఇప్పటికే అన్ని రకాల సమస్యలను సమర్ధంగా పరిష్కరిస్తున్నారని, కమిషన్ దృష్టికి వచ్చిన సమస్యలను కూడా పరిష్కరించాలని సూచించారు. సంస్థ ఛైర్మన్ బలరామ్ మాట్లాడుతూ కమీషన్ ఛైర్మన్ సూచించిన విధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి సింగరేణీలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కమిషన్ సూచన మేరకు సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల లైజన్ సెల్ కార్యాలయాన్ని కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో ఏర్పాటు చేశామని, నవంబర్ 12వ తేదీన దీనిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణిగుంట్ల ప్రవీణ్ తో పాటు సింగరేణి సంస్థ నుండి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్, పర్సనల్ జి.వెంకటేశ్వర్ రెడ్డి, జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ ఎస్. డి. ఎం.సుభాని, జీఎంలు శామ్యూల్ సుధాకర్ కవిత నాయుడు, మిస్ బెనడిక్ట్ నికోలస్, ఎస్సీ చీఫ్ లైజన్ ఆఫీసర్ దుర్గం రాంచందర్, ఎస్టి చీఫ్ లైజన్ ఆఫీసర్ వీసం కృష్ణయ్య, జీఎంలు సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘాల నాయకులు, ఏరియాల లైజన్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ చైన్ మెన్ పదోన్నతి కొరకై పరీక్ష

**కొత్తగూడెం ఏరియా సింగరేణి యాజమాన్యం**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** కొత్తగూడెం ఏరియాలో టైం రేటెడ్ ఖాళీలను భర్తీ చేయుటలో భాగంగా 02 అసిస్టెంట్ చైన్ మెన్ పదవున్నతికి పరీక్ష నిర్వహించారు. ఈ మేరకు సర్వే మజ్దూర్, సిఎటి-2గా మూడేళ్ళు విధులు నిర్వహించిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించి వచ్చిన 8 మంది ఉద్యోగులకు అసిస్టెంట్ చైన్ మెన్ ప్రాక్టికల్ టెస్ట్‌ను కొత్తగూడెం ఏరియా ఎస్ఓటు జిఎం జి.వి.కోటిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీజిఎం (సర్వే) ఎస్.సదానందం, డీజిఎం(పర్సనల్) బి.శివకేశవరావు, ఆఫీస్ సిబ్బంది డి.కిషోర్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్, ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# సింగరేణిలో అవినీతికి ఆస్కారం లేదు

**అక్రమాలు కనిపిస్తే విజిలెన్స్ దృష్టికి తీసుకురండి**

**విజిలెన్స్ వారోత్సవాల సభలో జీఎం కోఆర్డినేషన్ ఎస్.డి సుభాని**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) –** సింగరేణి సంస్థను పూర్తి అవినీతి రహితంగా, అక్రమాలకు తావు లేకుండా ఉంచేందుకు ప్రతిఒక్కరూ నీతి నిజాయితీలతో పనిచేయాలని, దృష్టికి వచ్చిన అక్రమాలపై విజిలెన్స్ శాఖకు ఫిర్యాదు చేయాలని జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎస్.డి ఎం.సుభాని కోరారు. సోమవారం హైదరాబాద్ సింగరేణిభవన్‌లో జరిగిన విజిలెన్స్ వారోత్సవాల ప్రతిజ్ఞ స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఉత్పత్తిలో, సంక్షేమంలో దేశంలోనే ఆదర్శప్రాయంగా ఉంటోందన్నారు. అదేవిధంగా నీతి నిజాయితీలో కూడా ఆదర్శవంత కంపెనీగా దీనిని నిలపాలని కోరారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఉద్యోగ నియామక ప్రక్రియలో పారదర్శకత కోసం మొట్టమొదటిసారిగా కంప్యూటర్ బేస్డ్‌టెస్ట్‌లను నిర్వహించారని, కారుణ్య ఉద్యోగ నియామకల్లో అవినీతి నిరోధకానికి కఠినచర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సింగరేణి ఉద్యోగులు కూడా అవినీతి నిర్మూలనలో, అక్రమాలను అరికట్టడంలో తమ వంతు బాధ్యతగా విజిలెన్స్ శాఖకు సమాచారం ఇవ్వాలని, సంస్థ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ మార్కెటింగ్ రవిప్రసాద్, జనరల్ మేనేజర్లు, శామ్యూల్ సుధాకర్, కవితనాయుడు, మిస్ బెనడిక్ట్ నికోలస్, శ్రీకృష్ణయ్య, సురేష్ సింగరేణిలోని వివిధ విభాగాల అధికారులు ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ ఛాంపియన్‌కు రియాజామాద్

**స్పోర్ట్స్ యూనిఫామ్ అందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ వనజ**



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) –** కాకతీయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ ఛాంపియన్‌కు రామచంద్ర కళాశాల విద్యార్థి ఎన్.కే.రియాజామాద్ పాల్గొననున్నారు. ఈ మేరకు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వనజ విద్యార్థికి స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూర్ణచంద్రరావు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బి.వెంకన్న, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## సూర్య దినపత్రిక వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**సూర్య యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ సంచికను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆవిష్కరించారు.ప్రజా సమస్యలను వెలికితీస్తూ, వాటిని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారమయ్యే విధంగా వార్తలు ప్రచురిస్తున్న సూర్య యాజమాన్యానికి,వార్తలు సేకరిస్తున్న జూలూరుపాడు మండల రిపోర్టర్ షేక్ సిద్ధిఖ్ కు శుభాకాంక్షలు తెలిపారు. సూర్య దినపత్రిక ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ మధుసూదన్ రావు, నున్నా రంగారావు, అల్లాడి నరసింహారావు, మంగీలాల్ నాయక్, వేల్పుల నరసింహారావు, నాగరాజు, రామకృష్ణ, ధరవత్ రాంబాబు, ప్రియాంక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సర్వజన,మాతా శిశు ఆసుపత్రుల్లో పడకేసిన వైద్యం





**ముగ్గురు మంత్రులు ఉన్నా హాస్పిటల్ అభివృద్ధి శూన్యం**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జె రమేష్**

**హాస్పిటల్ సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నిరసన దీక్ష**

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ సర్వజన హాస్పిటల్, రామవరంలో ఉన్న మాతా శిశు హాస్పిటల్స్ సమస్యలతో సతమతమవుతున్నాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జె రమేష్ అన్నారు. కొత్తగూడెం రామవరం లో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ సమస్యలు పరిష్కరించాలని సీపీఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన దీక్ష చేపట్టారు. దీక్షను ప్రారంభిస్తూ ఏ జె రమేష్ మాట్లాడుతూ వైద్యమో నారాయణ అంటూ పేద ప్రజలు ప్రభుత్వాసుపత్రికి వస్తే సౌకర్యాలు, డాక్టర్లు లేక వెనుతిరిగి పొమ్మంటూ వెక్కిరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం, అధికారుల అసమర్థత వలన ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు లేక పేదలకు వైద్యం అందని ద్రాక్షల తయారైందన్నారు. ఇటీవల కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆసుపత్రిలో సర్వే నిర్వహించగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయనీ. ఈ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశామని, స్పందించకపోవడంతో హాస్పటల్ ఎదుట ధర్నా కూడా చేసామని అయినా ప్రభుత్వ స్పందన శూన్యం అని ఆయన విమర్శించారు.హాస్పిటల్ లో నెలకు సరిపడా సప్లై చేయడానికి కూడా మందులు అందుబాటులో లేవనీ,హాస్పిటల్ మొత్తానికి మూడు స్ట్రక్చర్లు మాత్రమే ఉన్నాయనీ అన్ని రకాల మందులు ప్రభుత్వం నుండి సప్లై లేక ప్రైవేట్ మెడికల్ షాపులకు వెళ్లి మందులు కొనుక్కోమని డాక్టర్లు సలహాలిస్తున్నారని ఆరోపించారు .మాతా శిశు హాస్పిటల్ గత ప్రభుత్వం హంగు ఆర్భాటాలతో కార్పొరేట్ స్థాయిలో బిల్డింగ్ నిర్మించిందని, మేడిపండు చూడు మేలిమై ఉండు... పొట్ట విప్పి చూడు పురుగులుండు చందంగా ఈ హాస్పిటల్ పరిస్థితి ఉందనీ విమర్శించారు. హాస్పిటల్ మొత్తానికి ఒకే బీపీ మిషన్ ఉందనీ అది కూడా పనిచేయట్లేదని కరెంటు పోతే ఆపరేషన్ బంద్ ఇది మాతా శిశు హాస్పిటల్ దుస్థితి అని అన్నారు .కరెంటు పోతే జనరేటర్ ఆన్ చేయడానికి కూడా డీజిల్ పోయిన దీనస్థితికి హాస్పిటల్ నెట్టి వేయబడిందని ఆరోపించారు.ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తే తప్ప ఈ హాస్పిటల్స్ బాగుపడే పరిస్థితి లేదనీ ఈ నేపథ్యంలో జిల్లా మంత్రులు జోక్యం చేసుకొని హాస్పిటల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అనంతరం టౌన్ కార్యదర్శి లీక్కి బాలరాజు మాట్లాడుతూ హాస్పిటల్ లో కనీసం తాగడానికి మంచినీళ్లు కూడా లేని దుస్థితి దాపురించిందని అన్నారు.ఏజెన్సీ జిల్లా అయిన మన జిల్లా ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందించడం కోసం సర్వజన హాస్పిటల్ మాతా శిశు హాస్పిటల్ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం హాస్పిటల్ సూపరిండెంట్ రాధామోహన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభుత్వ దృష్టికి సమస్యలు తీసుకెళ్తామని హామీ ఇచ్చి దీక్ష విరమింపజేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ జిల్లా మంత్రులు స్పందించి హాస్పిటల్ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ టౌన్ కమిటీ సభ్యులు డి వీరన్న నందిపాటి రమేష్ బి వీరభద్రం అభిమన్యు ఎంఎస్ ప్రకాష్ యన్ యస్ రాజు గడల నరసింహారావు రమేష్ బాబు పద్మ నాగకృష్ణ రాం చరణ్ ప్రశాంత్ రాములు రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిగా పసుమర్తి ఏకగ్రీవ ఎన్నిక





**అభినందించి పుష్పగుచ్ఛం అందించి అభినందించిన**

**ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు దోసపాటి,రేగూరి బృందం**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా ఆర్య సంఘం అధ్యక్షులుగా ఖమ్మం నగర గుట్టలబజార్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో నామినేషన్ ప్రక్రియ నిర్వహించడం జరిగింది.సింగిల్ నామినేషన్ పసుమర్తి చందర్ రావు కల్లూరు ఏకగ్రీవంగా ఎన్నిక చేయటం జరిగింది. ఎన్నిక కార్యక్రమంలో ఆఫీసర్ దోసపాటి వెంకటేశ్వరరావు,పసుమర్తి చందర్ రావు ని ప్రకటించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చందర్ రావుఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్,నేలకొండపల్లి పట్టణ అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు మాట్లాడుతూ...ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడిని అభినందించారు. ఏకగ్రీవంగా ఎన్నిక చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలియజేశారు.జిల్లా ఎన్నికలాగే రాష్ట్రవ్యాప్తంగా గొడవలుకు తావివ్వకుండా వైశ్యులు ఐక్యత సాటుతూ కొనసాగాలని కోరారు. ఎంత కష్టమొచ్చినా అందరూ కలిసి పరిష్కరించే దిశగా ప్రయాణించాలని కోరారు. ఈ ఎన్నికలో పాల్గొన్నవారు వర్కింగ్ ప్రెసిడెంట్ నాగుబండి శ్రీనివాసరావు,కొత్త రమేష్,ఎర్ర నాగేశ్వరరావు,మాటూరు సుబ్రహ్మణ్యం,కొత్త వేణుబాబు,ఎండూరు బ్రహ్మం,కొప్పు కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మండల కార్యదర్శిగా మాదల ఎన్నిక

**పలువురు కామ్రేడ్స్ హర్షం వ్యక్తం**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 28 :** సిపిఎం పార్టీ మండల కమిటీ కార్యదర్శిగా రెండోసారి మాదాల వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిధిలోని తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో 9వ మండల మహాసభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి, జిల్లా కమిటి కార్యవర్గ సభ్యులు మాదినేని రమేష్, జిల్లా కమిటీ సభ్యులు చలమల విఠల్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకోగా. సిపిఎం మండల కార్యదర్శిగా మాదాల వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులుగా తన్నీరు కృష్ణార్జునరావు, ముదిగొండ అంజయ్య, తన్నీరు కృష్ణవేణి, గంప శ్రీనివాసరావు, దోమతోటి పుల్లయ్య, తెగుళ్ళ బాబు, మనమంటి వెంకటి, సామినేని హనుమయ్య, రేసు నాగేశ్వరరావు, రామనాథం, బట్టు నరసింహారావు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.